ప్రైవేటు పాఠశాలలకు అండగా ఉంటాం

• మంత్రి బొత్స సత్యనారాయణ



బీచ్‌రోడ్డు: ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. సిరిపురం వుడా చిల్డ్రన్స్ ఏరినాలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రైవేటు పాఠశాలలను మూయించాలనే ఆలోచన ఎప్పుడూ కలగదన్నారు. ప్రైవేటు పాఠశాలలతో సమానంగా ప్రభుత్వ పాఠశాలలను నడుపుతున్నామన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఎల్.చంద్రకళ, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీ రామచంద్రారెడ్డి, జనార్దన్ రెడ్డి, కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాలం .. ప్రత్యామ్నాయం!

• వలలతో వేట గిట్టుబాటు కాని వైనం
• డీజిల్ భారాన్ని తగ్గించుకునే ప్రయత్నం
• నగం బోట్లు ఫిషింగ్ హార్బర్‌కే పరిమితం

సాక్షి, విశాఖపట్నం: మత్స్యకారులకు కొన్నేళ్లుగా కాలం కలసి రావడం లేదు. ఆశించిన స్థాయిలో వేట గిట్టుబాటు కావడం లేదు. ఒకపక్క సముద్రంలో మునుపటిలా చేపల లభ్యత లేకపోవడం, మరోపక్క కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్ ధర వంటివి వీరికి ప్రతికూలంగా మారాయి. వలలతో చేపల వేట ఖర్చు అధికంగా అవుతోంది. మర బోట్లు వారం, పది రోజుల పాటు సముద్రంలో వేట కొనసాగిస్తాయి. ఒకసారి వల వేస్తే నాలుగైదు గంటల సేపు బోటును తిప్పాల్సి ఉంటుంది. ఇందుకు డీజిల్ బాగా వినియోగమవుతుంది. ఇలా ఒక దఫా వేటలో ఒక్క డీజిల్‌కే రూ.లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు ఖర్చవుతుంది. చేపలు సమృద్ధిగా దొరికితే ఫర్వాలేదు.. కానీ చేపలు తగినంతగా చిక్కడం లేదు. దీంతో మత్స్యకారులకు పెట్టుబడి సైతం గిట్టుబాటు కాక నష్టాల వేట సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరు మత్స్యకారులు ప్రత్యామ్నాయ వేట మార్గాలను అన్వేషిస్తున్నారు. వలలకు బదులు గాలంలతో వేట వైపు దృష్టి సారిస్తున్నారు. తీరానికి 50–60 నాటికల్ మైళ్ల దూరంలో లోతు ఎక్కువగా ఉండే ప్రాంతం గాలంతో వేటకు అనుకూలంగా ఉంటుంది. అక్కడ చేపల లభ్యత ఒకింత బాగుంటుంది. ఆయా ప్రాంతాల్లో బోట్లను ఉంచి తాళ్లకు అమర్చిన గాలాలు వేస్తారు. దీనికి బోట్లకు అరగంట సమయం సరిపోతుంది. వలల వేటకు గంటకు రూ.వెయ్యి వరకు డీజిల్ ఖర్చవుతుంది. ఇలా రోజుకు సగటున మూడు, నాలుగు సార్లు వేట సాగిస్తే పది రోజులకు 1,000–1,500 లీటర్ల డీజిల్ అవసరమవుతుంది. దీనికి రూ.లక్ష నుంచి లక్షన్నర వ్యయం అవుతుంది. అదే గాలం వేటకైతే నాలుగో వంతుకు మించదు. దీంతో మత్స్యకారులు ప్రస్తుత పరిస్థితుల్లో వలల వేట కలిసి రాని పక్షంలో గాలం వేటకు ప్రాధాన్యమిస్తున్నారు. విశాఖ ఫిషింగ్ హార్బర్ నుంచి దాదాపు 700 మరపడవలు వేట సాగిస్తుంటాయి. కొన్నాళ్లుగా వేట కలిసి రాక ఇందులో సగం బోట్లను హార్బర్‌లోనే కట్టేసి ఉంచేశారని మత్స్యకారులు చెబుతున్నారు.



గాలంతో చేపల వేట ఇలా (ఫైల్)

గాలాలకు పెద్ద చేపలు

గాలాలకు బొంతలు, పారలు, మట్టలు, ఎర్ర చేపలు, సైమన్లు, కోనాం, రాయి చేపలు వంటివి చిక్కుతున్నాయి. వీటి బరువు రెండు నుంచి ఐదారు కిలోల వరకు ఉంటాయి. మార్కెట్లో వీటికి రకాన్ని బట్టి కిలో రూ.200 నుంచి 600 వరకు మంచి ధర పలుకుతోంది. వలలకు ఆశాజనకంగా చేపలు లభ్యం కాకపోయినా బోటు యజమానులకు గాలం చేపలు ఆదుకుంటున్నాయి. దీంతో కొంతమంది మత్స్యకారులు గాలం వేట వైపు మొగ్గు చూపుతున్నారు. కేంద్ర ప్రభుత్వం డీజిల్ ధర పెంచడం మత్స్యకారులకు భారంగా మారడం, గతంకంటే చేపల లభ్యత తగ్గడంతో వేట వ్యయం తగ్గించుకుని నిలబడటానికి గాలం వేట ప్రత్యామ్నాయంగా కనిపిస్తోందని వైశాఖి డాలిఫ్‌న్ బోటు ఆపరేటర్ల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సూరాడ సత్తిబాబు 'సాక్షి'కి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం డీజిల్ ధరను తగ్గించాలని ఆయన కోరారు.



హార్బర్‌లో లంగరేసిన బోట్లు

సర్కారు సాయంతో ఉపశమనం : తెలుగుదేశం పార్టీ హయాంలో మత్స్యకారులకు డీజిల్‌పై లీటరుకు రూ.6 రాయితీ మాత్రమే ఇచ్చేది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ సబ్సిడీని రూ.9కి పెంచింది. మత్స్యకార భరోసా కింద ఏటా వేట నిషేధ సమయంలో ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున పరిహారం కూడా అందజేస్తోంది. ఈ సాయం తమకెంతో ఉపశమనం కలిగిస్తోందని, తమ వేట వృత్తిని వదిలి పోకుండా నిలబెడుతోందని మత్స్యకారులు పేర్కొంటున్నారు.

న్యాయస్థానాలు దేవాలయాలతో సమానం

• హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సోమయాజులు



మాట్లాడుతున్న సోమయాజులు

బీచ్‌రోడ్డు: న్యాయ స్థానాలు దేవాలయాలతో సమానమని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డీవీఎస్ సోమయాజులు అన్నారు. సమాజానికి విశిష్ట సేవలందించినందుకుగాను సోమయాజులుకు వొకేషనల్ ఎక్సలెన్స్ అవార్డును రోటరీ క్లబ్ అందజేసింది. ఈ కార్యక్రమం నగరంలోని ఓ హోటల్‌లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన తీర్పుల కోసం సామాన్యులు న్యాయమూర్తులను ప్రార్థిస్తారన్నారు. కోర్టులు త్వరితగతిన కేసులు పరిష్కరించడంతో సామాన్యుడి సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. ప్రభుత్వ పరంగా ఎన్నో పెండింగ్ కేసులు ఉన్నా..సామాన్యులకు చెందిన అనేక కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు జి.ఎస్.రాజు, ప్రెసిడెంట్ ఆర్.రామకృష్ణారావు, కార్యదర్శి ఎస్.ఎస్.ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.

దేశ ఆర్థిక సమగ్రతలో కస్టమ్స్ పాత్ర కీలకం



మాట్లాడుతున్న విశాఖ పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దూబే

బీచ్‌రోడ్డు: ఆదాయ సేకరణ, వాణిజ్య సౌలభ్యం, దేశ ఆర్థిక సమగ్రతను కాపాడటంలో కస్టమ్స్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని విశాఖపట్నం పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దూబే అన్నారు. అంతర్జాతీయ కస్టమ్స్‌డే ను పురస్కరించుకొని శనివారం వుడా చిల్డ్రన్ ఎరీనాలో విశాఖపట్నం కస్టమ్స్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ విశాఖలో కస్టమ్స్ పరిధి చాలా విస్తృతంగా ఉందన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం, విశాఖ, గంగవరం పోర్టులు ద్వారా అధిక మొత్తంలో ఆదాయ సేకరణ జరుగుతోందన్నారు. విశాఖ కస్టమ్స్ చీఫ్ కమిషనర్ సంజయ్ పంత్ మాట్లాడుతూ 2022–23 ఆర్థిక సంవత్సరంలో విశాఖపట్నం కస్టమ్స్ నుంచి జాతీయ ఖజానాకు రూ.15,990.62 కోట్లు ఆదాయాన్ని సమకూరిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రూ.16,942 కోట్ల లక్ష్యంగా పెట్టుకున్నామని, గత డిసెంబర్ నాటికి రూ.11,757.82 కోట్లు సేకరించిట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్టమ్స్ ప్రిన్సిపల్ కమిషనర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


ఐఐసీహెచ్‌ఈ ఫెలోగా ఆచార్య జీఎంజే రాజు



జీఎంజే రాజును అభినందిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

ఏయూక్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం కెమికల్ ఇంజినీరింగ్ విభాగం సీనియర్ ఆచార్యులు ఆచార్య జీఎంజే రాజు విశేష గుర్తింపు పొందారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్ ఫెలోగా ఆయన ఎంపికయ్యారు. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు ఆయనకు అందాయి. ఇంజినీరింగ్ నాలెడ్జ్ – ప్రాక్టిస్ రంగంలో ఆయన మూడు దశాబ్దాలుగా అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ ఫెలోగా ఎంపిక చేసింది.ఈ సందర్భంగా ఆచార్య జీఎంజే రాజును ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి శనివారం తన కార్యాలయంలో అభినందించారు. ప్రతిష్టాత్మకమైన ఐ.ఐ.సి.హెచ్.ఈ ఫెలోగా ఏయూ ఆచార్యులు రాజు ఎన్నిక కావడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య జి.ఎం.జె రాజును విశ్వవిద్యాలయ ఆచార్యులు అభినందించారు.

ఘనంగా తాజుద్దీన్‌బాబా జయంతి



చందల్, చాదర్‌తో ఊరేగింపుగా వస్తున్న తిరుపతిరెడ్డి బాబా

తగరపువలస: భీమిలి మండలం దాకమర్రి పంచాయతీ నీలయమ్మ సత్రం కూడలిలోని తాజుద్దీన్‌బాబా 163వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు చాదర్, చందల్‌తో ఊరేగింపుగా తీసుకువచ్చి బాబా ఆస్థానంలో ఉంచి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నేలవేషాలు, కోలాటం, బాణసంచా కాల్పులు, పులివేషాలతో ప్రదర్శనగా తీసుకొచ్చారు. ఆశ్రమ వ్యవస్థాపకుడు ఎ.తిరుపతిరెడ్డి బాబా భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఆశ్రమం ఆవరణలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులతో ఆశ్రమం సందడిగా కనిపించింది. ఆవరణలో తీర్థం నిర్వహించారు. ఆదివారంతో బాబా జయంతి ఉత్సవాలు ముగియనున్నట్టు ట్రస్ట్ ప్రతినిధి డి.రాము కుమందన్ తెలిపారు.

చెరువులో పడి యువకుడి మృతి

లక్కవరపుకోట : మండలంలోని చందులూరు గ్రామ శివారులో ఉన్న చెరువులో పడి విశాఖపట్నం జిల్లా ఆరిలోవ ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ గొలగాని సతీష్ (22) శనివారం మృతి చెందాడు. ఎస్‌ఐ ఆర్.గోపాలరావు తెలిపిన వివరాల ప్రకారం.. ఆరిలోవ ప్రాంతానికి చెందిన కొంత మంది క్రైస్తవ మత ప్రచారకులను ఆటోలో చందులూరు గ్రామానికి మృతుడు సతీష్ తీసుకొచ్చాడు. మత ప్రచారకులు గ్రామంలో పర్యటించగా తను ఆటోలోనే ఉండిపోయాడు. కొద్దిసేపటి తరువాత ఆటోను అక్కడ వదిలి బహిర్భూమికై సమీపంలో గల చెరువు వద్దకు వెళ్లి అందులో ప్రమాదవశాత్తు జారి పడి మృతి చెందాడు. కాగా మత ప్రచారకులు సతీష్‌ను వెతకినా ప్రయోజనం లేకపోయింది. మృతుడి సెల్‌ఫోన్‌కు ఫోన్ చేయగా చెరువు సమీపంలో ఒక మహిళకు దొరకడంతో ఆమె సెల్‌లో మాట్లాడి, సెల్ దొరికిందని సమాధానం చెప్పింది. దీంతో ఆ ప్రాంతంలో గాలించగా చెరువులో విగతజీవిగా కనిపించాడు. స్థానికుల సమాచారంతో ఎస్‌ఐ గోపాలరావు తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని శవ పంచనామ నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎస్.కోట సీహెచ్‌సీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

స్థిరాస్తుల/చరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6)/6(2) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల/చరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే లాంఛనంగా/భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిర & చరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు వివరములు దిగువన నిర్వచించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 14.02.2024, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు

(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లో రూలు 8 (6) / రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద చట్టబద్ద 15 రోజుల అమ్మకం ప్రకటన.

1 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): (1). లేటు శ్రీ. ఆదాడి వెంకట సముద్రాల నాయుడు మరణించినందున ఆయన తరుపున చట్టబద్ధమైన వారసులు: ఎ) శ్రీమతి ఆదాడి ఆది మంగేశ్వరీ దేవి, భర్త: లేటు ఆదాడి వెంకట రమణ, డోర్ నెం. 39-5-17/2, మురళీ నగర్, టెన్నిస్ కోర్టు దగ్గర, విశాఖపట్నం-530007, (బి). కుమారి ఆదాడి వెంకట సత్య రుద్ర ప్రియ నాయుడు, మైనర్, గార్డియన్ తల్లి: శ్రీమతి ఎస్.వి. శ్రీమాల, భర్త: ఆదాడి వెంకట సముద్రాల నాయుడు, డోర్ నెం. 39-5-17/2, మురళీ నగర్, టెన్నిస్ కోర్టు దగ్గర, విశాఖపట్నం-530007, (సి) శ్రీమతి ఎస్.వి. శ్రీమాల, భర్త: ఆదాడి వెంకట సముద్రాల నాయుడు, డోర్ నెం. 39-5-17/2, మురళీ నగర్, టెన్నిస్ కోర్టు దగ్గర, విశాఖపట్నం-530007. (2) హామీదారు: శ్రీమతి ఆదాడి ఆది మంగేశ్వరి దేవి, భర్త: లేటు ఆదాడి వెంకట రమణ, డోర్ నెం. 39-5-17/2, మురళీ నగర్, టెన్నిస్ కోర్టు దగ్గర, విశాఖపట్నం-530007. బకాయి మొత్తం: 31.12.2023 నాటికి రూ. 26,01,838.17/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల ఒక వెయ్యి ఎనిమిది వందల ముప్పై ఎనిమిది రూపాయలు మరియు పదిహేడు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం, జీవిఎంసి పరిధి, ద్వారకానగర్ ఎస్‌ఆర్‌ఓ, కప్పరాడ గ్రామం, పట్టా నెం. 99, ఎస్.నెం. 9/9 I, డోర్ నెం. 39-1-31/1/2, మొత్తం 266 చ॥గ॥ లేదా 222.41 చ॥మీ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 133 చ॥గ॥ స్థలం మరియు అందులోనున్న 1వ అంతస్తు 1138 చ॥అ॥ ఆర్‌సిసి ఫ్లాట్ ఇల్లు (రిజిస్టర్డు పార్టిషియన్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2241/2011 తేది. 22.08.2011). హద్దులు: తూర్పు: కె. రామచంద్రా రెడ్డి యొక్క ఆస్తి, దక్షిణం: 15 అ॥ రోడ్డు, పడమర: పద్మావతి యొక్క ఆస్తి, ఉత్తరం: యజ్ఞవల్లి యొక్క ఆస్తి.

రిజర్వు ధర: రూ. 66,25,000/- (అక్షరాల అరవై ఆరు లక్షల ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు సొమ్ము: రూ. 6,62,500/- (అక్షరాల ఆరు లక్షల అరవై రెండు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ. 70,000/- (అక్షరాల డెబ్బై వేల రూపాయలు మాత్రమే)

2 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): (1). [illegible] బకాయి మొత్తం: తేది.31.12.2023 నాటికి బకాయి రూ. 54,14,680.30/- [illegible] + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

[illegible]

రిజర్వు ధర: రూ. 42,12,000/- (అక్షరాల నలభై రెండు లక్షల పన్నెండు వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు సొమ్ము: రూ. 4,21,200/- (అక్షరాల నాలుగు లక్షల ఇరవై ఒక్క వేల రెండు వందల రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ. 50,000/- (అక్షరాల యాభై వేల రూపాయలు మాత్రమే)

3 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): [illegible] బకాయి మొత్తం: తేది.31.12.2023 నాటికి బకాయి రూ. 62,31,064.84/- [illegible]

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

[illegible]

రిజర్వు ధర: రూ. 49,50,000/- (అక్షరాల నలభై తొమ్మిది లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు సొమ్ము: రూ. 4,95,000/- (అక్షరాల నాలుగు లక్షల తొంభై ఐదు వేల రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ. 50,000/- (అక్షరాల యాభై వేల రూపాయలు మాత్రమే)

4 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): (1) M/s జగన్నాథ్ షిప్పింగ్ & ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ [illegible] (8). శ్రీమతి. చిట్టూరి జానకీరామ్, భర్త: సిహెచ్ ఎస్ ఆర్ ప్రసాద్, డి.నెం: 10-3-8/51, ఫ్లాట్ నెం 508, శైలానమెట్ట, విశాఖపట్నం-530003. (9). శ్రీమతి. డి లక్ష్మి దేవి, భర్త: దంతులూరి వెంకట రామరాజు, ఫ్లాట్ నెం. 2, డి.నెం.7-5-42, పాండురంగాపురం, విశాఖపట్నం-530003. (10). శ్రీ. డి వెంకట రామ రాజు, తండ్రి: సూర్యనారాయణ, ఫ్లాట్ నెం. 2, డి.నెం.7-5-42, పాండురంగాపురం, విశాఖపట్నం-530003. (11). శ్రీమతి. పేరిచర్ల వెంకట సుబ్బలక్ష్మి, భర్త: పి హరినాథ రాజు, డి.నెం: 49-54-23, గ్రీన్ పార్క్ కాలనీ, బి ఎస్ లేఅవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013. (12). శ్రీ. పేరిచర్ల హరినాథ రాజు, తండ్రి: శ్రీ పి భోగి రాజు, డి.నెం: 49-54-23, గ్రీన్ పార్క్ కాలనీ, బి ఎస్ లేఅవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013. బకాయి మొత్తం: తేది. 31.12.2023 నాటికి బకాయి రూ. 34,53,58,113.80 (అక్షరాల ముప్పై నాలుగు కోట్ల యాభై మూడు లక్షల యాభై ఎనిమిది వేల నూట పదమూడు రూపాయలు మరియు ఎనభై పైసలు) + తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలు.

అమ్మకానికి పెట్టిన ప్లాంట్ & మెషినరీ వివరములు

ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం, ఆనందపురం, నేలకుండీలు జంక్షన్ దగ్గర, తర్లువాడ గ్రామం వద్ద గల ప్లాంట్ & మెషినరీ వివరములు దిగువన తెలుపబడినవి. Longitude & Latitude: 17"53'19N 83"19'58"E.

No.	DESCRIPTION OF ITEMS	Qty
1	Semi-finished Fabricated Steel Barges and its Estimated Weight, Top and Bottom, Side Plates, Inside Partitions, Rain forcement Angles, etc..	193
2	MS Steel Plates Semi finished Fabricated Keels 4 Nos, INCLUDING inside Room 1 No	39.12
3	MS Steel Semi finished Fabricated Caisson Gate, Total weight	169.86
4	Hallow Pipe/ Horizontal Storage tanks without end Plates 4 Nos, Including Inside Structures	34.6
5	MS Steel Barge Bunker cabins 3 sets	33.1
6	MS Steel Half Frames 58 Nos each	8.12
7	MS Steel Full Frames 12 mm, 16mm Plates,	15.55
8	MS Steel Skids – 4 Nos with supporting Structures 4Nos	45
9	1SMC 300-52mts ISMB400-24mts	2.2
10	wire rope slings one lot	2
11	Air compressor (Receiver mounted)	1
12	30 kw motor with Kirloskar pump (apex make)	1
13	Nylon rope 40mm- 1 Lot	1
14	MIG welding M/C 600 amps, 4 Nos (make SR welding)	4
15	Panasonic welding M/C -2Nos (Inverter)	2
16	Pipe bends unused partly fabricated	1.5
17	New unused gang ways	3
18	750*620 mm -12 mm thick plates 3nos	0.132
19	750*650mm 10mm thick plates with 250 hole 7 no's	0.235
20	Fabricated tools boxes/ cup boards 1 lot	1
21	Trolley – 3Nos	3
22	Marine Gen sets – 3 Nos (3R1040 –MCA), Radiator - 42 HP 1500RPM, 415V, 50726	3
23	Engine mounted pumps – 2Nos	2
24	Engine Spare Parts (fitting, Rediators, Structures etc)	1
25	Aluminium Anods	1600
26	Used Electrical cable 1 lot	1
27	Submersible Arc welding Machine	2
28	MIG 500i Esab Welding Machine	26
29	ARC 400i Esab Welding Machine	18
30	Auto k400 Esab Welding Machine	4
31	Auto RS400 Esab Welding Machine	5

No.	DESCRIPTION OF ITEMS	Qty
32	Champ MIG 600 ADOR	4
33	Welding Cable Stands	44
34	Panasonic Welding Machine (inverter)	11
35	Life bouys (Floating rings) 2.5 kg SHM	12
36	Portable Blowers	22
37	3000 i TIG welding Machine , AC/DC Esab	1
38	2 PRA 1200S welding Machine	1
39	Automatic Welding Machine	1
40	LPG Cylinder 19 kg cap. Wt 47 kg	43
41	Flanges/ bends/ new/ unused lot, 500Kg	1
42	O2 Cylinders 3 no's with trolly	3
43	Electrical Panel boards -PCC u APSFC	1
44	Portable Fire extinguishers (ABC)	1
45	20 lits Thinner Asian Paints.	16
46	Pedestial Fans	4
47	GI Trunk boxes used –	6
48	JCB Hydra AP31BU9505 – 12T	1
49	150 KVA Electrical Transformers	1
50	DG Set 400 KVA.	1
51	DG Set125 KVA	1
52	DG Set 220 KVA	1
53	Actuators 8 Nos different sizes	8
54	Self Primable Non Submersible Pumps	3
55	60 NB, Flexible rubber hose with Brass coupling (3Units Each)	9
56	Tool kit Assemble Boxes 15 kg each	6
57	Hose with cables with drums	4
58	Electrode with Ador make 15 Kg box each 1.63 mm/ MIG/MAG wire	253
59	Angles grinder wheels (Boxes) 50 Nos in each box	1
60	Miscellaneous safety items- 1 Lot	1
61	50 T Hydraulic Jack	1
62	ESAB TIG/MIG wire, 15 Kg each	17
63	Aluminium welding cable bundle	2
64	Welding Cutting M/C –	2
65	PUG Cutting M/C -	5
66	Unused MS Plates of different sizes	237
67	Angles 90x90x10	5
68	Angles 12x120x10	3
69	chequered plates 6mm	2
70	GI Scheduled pipes of various sizes	45

రిజర్వు ధర: రూ. 4,98,00,000/- (అక్షరాల నాలుగు కోట్ల తొంభై ఎనిమిది లక్షల రూపాయలు మాత్రమే)
ధరావత్తు సొమ్ము: రూ. 49,80,000/- (అక్షరాల నలభై తొమ్మిది లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ. 5,00,000/- (అక్షరాల ఐదు లక్షల రూపాయలు మాత్రమే)
బ్రాంచ్ అధికారిని సంప్రదించుటకు ఫోన్ నెంబర్: 8950590660

5 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): (1). M/s శ్రీ పిల్లా మెటల్ అండ్ ఎల్ఎల్‌పి, [illegible] 3. శ్రీ పిల్లా సూర్య జనార్ధనరావు, తండ్రి: లేటు వెంకటయ్య నాయుడు, డి.నెం. 15-12-34/2, నిదమాన్ దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002 (పార్టనర్). 4. శ్రీ పిల్లా వీర శివ కిషోర్, తండ్రి: పిల్లా సూర్య జనార్ధనరావు, డి.నెం. 15-12-34/2, నిదమాన్ దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002 (పార్టనర్), 5. శ్రీమతి కర్రి లలితా శివ జ్యోతి, భర్త: అప్పారావు, ఫ్లాట్ నెం. 310, శోభా పావని అపార్ట్‌మెంట్స్, 1-9-1114 నుండి 1117, మర్రాభాయి దేశ్‌ముఖ్ హాస్పిటల్ ఎదురుగా, విద్యానగర్, హైదరాబాద్-500044 (పార్టనర్), 6. శ్రీమతి పిల్లా పద్మ పైడిరాజు, భర్త: జయకృష్ణ, డి.నెం. 11-4-7/4, దసపల్లా ఎగ్జిక్యూటివ్ కోర్టు ఎదురుగా, వాల్తేరు మెయిన్ రోడ్డు, విశాఖపట్నం (పార్టనర్), 7. శ్రీమతి పిల్లా రాములక్ష్మి, భర్త: శ్రీ పిల్లా వెంకట రమణ బాబు, తండ్రి: సూర్య జనార్ధనరావు, డి.నెం. 15-12-34/1, నిదమాన్ దొడ్డి, గవరపాలెం, అనకాపల్లి-531002 (హామీదారు).

బకాయి మొత్తం: తేది. 31.12.2023 నాటికి బకాయి రూ. 14,79,22,349.60/- (అక్షరాల పద్నాలుగు కోట్ల డబ్బై తొమ్మిది లక్షల ఇరవై రెండు వేల మూడు వందల నలభై తొమ్మిది రూపాయలు మరియు అరవై పైసలు) + తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలు.

LLP పరికరాలు, ప్లాంట్ & మెషినరీ వివరములు దిగువ తెలుపబడినవి

No.	Description & Purpose	Qty
1	Rock Breaker Assy (HSN 8431) Part No. JSB81	2 Nos
2	MMR Make Model Quarry Drill Master RD-4 a) FD-4 Hammer-1 No. b) 4 ½ dia button bits-2 Nos c) Drill Tube 3 mtr long-3 Nos d) Drill Tube 2mtrs long-1 No e) Hose pipe-30 mtrs with end fittings f) Spanner set and toolbox with accessories	1 lot
3	CPS-450-200 port. Air Compressor coupled with Leyland Engine Model ALUWo6DTi	
4	Nordberg Nordwheeler three stage mobile crushing & Screening Plant model NW 106 1.Primary Mobile Crushing Unit (NW106) consisting of: a) TK 11-42-2V Vibrating Feeder within built scalp deck & Frequency Convertor b) Feed Hopper-9, cubic meter capacity c) Jaw Crusher model C106 with Squirrel cage Electric Motor of 110 KW d) GSB conveyor 18m length	 1 No 1 No 1 No 1 No
	2. Secondary Mobile Crushing Unit NW220 GPD consisting of: a). DS1855 IV Deck vibrating Screen b). Cone Crusher model GP220 Extra Coarse with Squirrel Cage Electric motor of 200 kw c). Conveyors & Structures for above Crushing Plant	 1 No 1 No 1 No

No.	Description & Purpose	Qty
	3. Tertiary Mobile crushing Unit NW7150C consisting of: a). CVB 1855 IV Deck Vibrating Screen b). Barmac Vertical Shaft Impactror model B7150E with Squirrel cage Electric motor of 150*2 No c) Conveyors & structures for above Crushing Plant d). Surge Bin Hoppers of 20m3 volume, Feeders VMO 20/10 with variable Frequency Drive (2 sets) e). metal Detector f). Electrical, Control panels, Independent Transportation Units for above Primary. Secondary & Tertiary Crushers etc.	 1 No 1 No 1 No 2 No 1 No 1 No
5	Electric Equipment: a). 1000 KVA, 11/433V, OLTC b). 11 KVA Line Material c). Supply of 11 KV .0 PCVCB, Supply of control relay panel, 24V DC Battery Charger d). Basic Assembely Feeder VMO017.5*8, Electric Cables, Complete Set Hardware e). 3.5 Core Aluminum Armoured Cable	
6	Lorry Weigh Bridge Capacity: 1,00,000 Kg. Platform Size: 18*3 M, Pit-Mounted Model	
7	Electrical Horizontal Hummer Screen Equipment's	1 No
8	Supply and erection of AAC Cable of 6km line, Bay Extension (33/11KV Sub Station) and MIS	1 No
9	Steel Supporting Structure/Cables	

రిజర్వు ధర: రూ. 6,46,50,000/- (అక్షరాల ఆరు కోట్ల నలభై ఆరు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు సొమ్ము: రూ. 64,65,000/- (అక్షరాల అరవై నాలుగు లక్షల అరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ. 6,50,000/- (అక్షరాల ఆరు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)

6 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): (1). శ్రీ బందారు వీర వెంకట సత్యనారాయణ మూర్తి, తండ్రి: లేటు బందారు ధర్మరాజు, డోర్ నెం. 8-1-7, 4వ అంతస్తు, ఫ్లాట్ నెం. 502, కృష్ణాంజలి టవర్స్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530013, (2). శ్రీ బందారు వీర వెంకట సత్యనారాయణ మూర్తి, తండ్రి: లేటు బందారు ధర్మరాజు, డోర్ నెం. 9-15-16(14), ఫ్లాట్ నెం. 403, రాయల్ హోమ్స్ అపార్ట్‌మెంట్, సిబిఎమ్ కాంపౌండ్, విజెపి రోడ్డు, విశాఖపట్నం-530003, (3). శ్రీ బందారు వీర వెంకట సత్యనారాయణ మూర్తి, తండ్రి: లేటు బందారు ధర్మరాజు, డోర్ నెం. 123, 124, శ్రీనివాస ఏజెన్సీస్, హెచ్‌పి గ్యాస్ డీలర్, కౌసిక రోడ్డు, కొత్తపేట, తూర్పు గోదావరి జిల్లా-533223, (4). శ్రీ బందారు వీర వెంకట సత్యనారాయణ మూర్తి, తండ్రి: లేటు బందారు ధర్మరాజు, డోర్ నెం.6-94-3, కొత్తపేట, తూర్పు గోదావరి జిల్లా-533223, (5). శ్రీ బందారు వీర వెంకట సత్యనారాయణ మూర్తి, తండ్రి: లేటు బందారు ధర్మరాజు, డోర్ నెం. నెం. 6-147, రోటరీ నగర్, [illegible] బకాయి మొత్తం: తేది.31.12.2023 నాటికి బకాయి రూ. 1,29,17,441.42 [illegible] + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

[illegible] సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 6037/2015 తేది. 13.08.2015.

రిజర్వు ధర: రూ. 52,29,000/- [illegible]
ధరావత్తు సొమ్ము: రూ. 5,22,900/- (అక్షరాల ఐదు లక్షల ఇరవై రెండు వేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ. 50,000/- (అక్షరాల యాభై వేల రూపాయలు మాత్రమే)

7 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): 1. శ్రీ కోరాడ వివిఎస్‌ఎస్ రామ గోపాల్, [illegible] 2. శ్రీమతి కోరాడ దీపమణి, భర్త: శ్రీ కోరాడ [illegible] విశాఖపట్నం-530017. తేది.31.12.2023 నాటికి బకాయి మొత్తం: రూ. 2,64,57,261.00 [illegible] + వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

[illegible] (విశాఖపట్నం ఎస్.ఆర్.ఒ., రిజిస్టర్డు గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం.1462/2008, తేది. [illegible]

రిజర్వు ధర: రూ. 2,09,00,000/- (అక్షరాల రెండు కోట్ల తొమ్మిది లక్షల రూపాయలు మాత్రమే)
ధరావత్తు సొమ్ము: రూ. 20,90,000/-(అక్షరాల ఇరవై లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల మొత్తం: రూ. 2,50,000/- (అక్షరాల రెండు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)

[illegible] ప్రస్తుతం ఆస్తి నెం. 2 లోని బిల్డింగ్ కూల్చివేయబడినది మరియు అందులో 8925 చ॥అ॥ విస్తీర్ణంతో స్టిల్ట్+ గ్రౌండ్ + మూడు అంతస్తులలో 8 ఫ్లాట్స్‌తో కూడిన "ఆర్‌జి టవర్స్" అపార్ట్‌మెంట్ నిర్మాణంలో ఉంది.

రిజర్వు ధర: రూ. 2,72,00,000/- (అక్షరాల రెండు కోట్ల డబ్బై రెండు లక్షల రూపాయలు మాత్రమే),
ధరావత్తు సొమ్ము: రూ. 27,20,000/- (అక్షరాల ఇరవై ఏడు లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే),
బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3,00,000/- (అక్షరాల మూడు లక్షల రూపాయలు మాత్రమే)

బ్రాంచ్ అధికారిని సంప్రదించుటకు ఫోన్ నెంబర్: 8950590660

ఇ-వేలం తేది & సమయం: 28.02.2024, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు

(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లో రూలు 8 (6) / రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద చట్టబద్ద 30 రోజుల అమ్మకం ప్రకటన.

8 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): 1) M/s. JMR ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్, ఫ్లాట్ నెం. 303, వాల్తేరు హైట్స్ అపార్ట్‌మెంట్స్, ఎ యు అవుట్ గేటు ఎదురుగా, చినవాల్తేరు, విశాఖపట్నం. 2) శ్రీ కొణతాల అప్పలనాయుడు, తండ్రి: లేటు సూరిరాజు, ఫ్లాట్ నెం. 303, వాల్తేరు హైట్స్ అపార్ట్‌మెంట్స్, ఎ యు అవుట్ గేటు ఎదురుగా, చినవాల్తేరు, విశాఖపట్నం 530003. 3) పార్టనర్: శ్రీమతి గంగుల రోహిణి, భర్త: రమేష్, ఫ్లాట్ నెం. 303, వాల్తేరు హైట్స్ అపార్ట్‌మెంట్, అవుట్ గేటు ఎదురుగా, చినవాల్తేరు, విశాఖపట్నం-530003. 4) M/s. జయకృష్ణ స్టీల్స్, ప్రొప్రయిటర్: శ్రీ కొణతాల అప్పలనాయుడు, డి.నెం 26-8-63, రాజారామ్ మోహన్‌రాయ్ రోడ్డు, వెలంపేట, మున్సిపల్ స్టేడియం దగ్గర, విశాఖపట్నం-530001.

బకాయి మొత్తం: తేది. 31.12.2023 నాటికి రూ. 5,25,77,101.63/- (అక్షరాల ఐదు కోట్ల ఇరవై ఐదు లక్షల డబ్బై ఏడు వేల నూట ఒక్క రూపాయలు మరియు అరవై మూడు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

(భీమునిపట్నం ఎస్‌ఆర్‌ఓ., రిజిస్టర్డు సేల్‌డీడ్ నెం.2177/2011 తేది. 06.07.2011) (ఆస్తి ఐడి నెం: UBINVSKARB6190): గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం, భీమునిపట్నం మండలం, కుమ్మరిపాలెం గ్రామం, జిరాయితీ పట్టా నెం. 05, సర్వే నెం. 48/2లో M/s. జయకృష్ణ స్టీల్స్, ప్రొప్రయిటర్: శ్రీ కొణతాల అప్పలనాయుడు పేరుగల 3388 చ॥గ॥ (డాక్యుమెంట్ ప్రకారం), వాస్తవంగా 3060 చ॥గ॥ ఖాళీ స్థలం. ఆస్తికి హద్దులు (డాక్యుమెంట్ ప్రకారం) ఉత్తరం: కనకాల నన్నానమ్మ భూమి మరియు జేమ్స్ దాకో భూమి, దక్షిణం: కొండ్రపెంటయ్య భూమి మరియు గవర్నమెంట్ భూమి, తూర్పు: బార్ల అప్పారావు భూమి మరియు మెయిన్ రోడ్డుకు వెళ్లే రోడ్డు కొరకు విడిచిపెట్టిన ఉత్తరంవైపు టి. శ్రీనివాసరావు భూమి, పడమర: కాగుపాటి కమల లక్ష్మి భూమి.

రిజర్వు ధర: రూ. 1,46,70,000/- (అక్షరాల ఒక కోటి నలభై ఆరు లక్షల డబ్బై వేల రూపాయలు మాత్రమే),
ధరావత్తు సొమ్ము: రూ. 14,67,000/-(అక్షరాల పద్నాలుగు లక్షల అరవై ఏడు వేల రూపాయలు మాత్రమే),
బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,50,000/- (అక్షరాల ఒక లక్ష యాభై వేల రూపాయలు మాత్రమే)

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. 1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ www.mstcecommerce ద్వారా నిర్వహించబడును.2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp దర్శించండి మరియు బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ & రిజిస్ట్రేషన్ దయచేసి క్లిక్ చేయండి. 3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి. పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8 (6)/ రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది : 24.01.2024, స్థలం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కదిలొచ్చిన బలగం



సంగివలసలో జరిగిన 'సిద్ధం' సభకు ఉత్తరాంధ్ర నుంచి భారీగా వైఎస్సార్ సీపీ శ్రేణులు తరలివచ్చారు. 'ఎన్నికల యుద్ధానికి నేను సిద్ధం.. మీరు సిద్ధమా? అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభలో ఇచ్చిన పిలుపునకు.. మేము సైతం యుద్ధానికి సిద్ధమేనని ప్రకటించారు. లక్షల గొంతులు దిక్కులు పిక్కటిల్లేలా తమ సంఘీభావాన్ని తెలిపారు. పలువురు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

–తగరపువలస

నేను సైతం.. జగన్ కోసం..



ప్రచార రథంపై అమర్‌నాథరెడ్డి

తగరపువలస: వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన రామిరెడ్డి అమరనాథ్‌రెడ్డికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంటే పంచ ప్రాణాలు. విశాఖ శివారు దువ్వాడ ఫార్మాసిటీకి చెందిన లీ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్‌లో 11 ఏళ్లుగా క్వాలిటీ విభాగంలో పనిచేస్తూ గాజువాకలో ఉంటున్నాడు. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్నందున రూ.40వేల జీతం వచ్చే ఉద్యోగాన్ని వదిలేసుకున్నాడు. ప్రతి వీధిలో, గ్రామాల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం చేసేందుకు తన ద్విచక్రవాహనాన్ని ప్రచార రథంగా మార్చుకున్నాడు. ఈ సందర్భంగా సంగివలసలో శనివారం జరిగిన సిద్ధం సభకు వచ్చాడు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారంలో పాల్గొనేందుకు తన భార్య మనోజ్ఞ, ఏడాది పాప నివేదితారెడ్డిని గుంటూరులోని తన అత్తవారింట్లో వదిలి పెట్టినట్టు తెలిపాడు. ఎన్నికలు ముగిసి.. వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే వరకు తాను ప్రచారంలో పాల్గొంటానన్నారు. అతని ద్విచక్రవాహనంతో పాటు హెల్మెట్‌ను కూడా పార్టీ ప్రచారం నిమిత్తం స్టిక్కర్ వేయించుకున్నాడు అమర్‌నాథ్‌రెడ్డి.



సభకు వస్తున్న వృద్ధుడు, దివ్యాంగుడు



దప్పులతో ఉత్సాహపరుస్తున్న కళాకారులు



పార్టీ టీ షర్టులు, జెండాలతో కార్యకర్తలు



ప్రవేశద్వారం వద్ద తనిఖీ చేస్తున్న పోలీసులు



క్యూలో సభా ప్రాంగణానికి వస్తున్న వృద్ధులు



సిద్ధం పోస్టర్ల ప్రదర్శన



సభకు వస్తున్న పార్టీ శ్రేణులు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జై కొడుతున్న మహిళాలోకం

జగనే మళ్లీ రావాలి..



ఇప్పుడున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా రావాలి. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా నేరుగా మన ఖాతాల్లో నగదు జమ చేస్తున్నారు. మధ్యవర్తులు లేని ప్రజాపాలనలో లంచాలకు, అవినీతికి తావులేదు. చంద్రబాబు పొరపాటున వస్తే అవినీతికి ద్వారాలు తెరిచినట్టే.

– కె.మాధవి, అమలాపురం

రైతు సంక్షేమం పట్టని చంద్రబాబు



పేదలంటే.. పెత్తందార్ల ఇళ్లలో పనిచేసే కూలీలుగా చంద్రబాబు భావించేవారు. 2014 ఎన్నికల ముందు రైతులకు రుణమాఫీ చేస్తానని ప్రకటించి గెలిచిన తర్వాత పక్కనపెట్టేశారు. 2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత రైతే రాజయ్యాడు. ఏటా పెట్టుబడి రాయితీ, విత్తు, ఎరువులు రైతుల వద్దకే చేరుతున్నాయి. మనసున్న ముఖ్యమంత్రిగా అందరి మన్ననలు అందుకున్నారు.

– శెగ్గి సూరిబాబు, కొమ్మిక, కేడీపేట

విశ్వసనీయతకు జగన్ మారుపేరు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చెప్పిందే చేస్తారు, చేసేదే చెబుతారు. ఇలాంటి ముఖ్యమంత్రిని మళ్లీ మనం చూడలేం. విశ్వసనీయతకు జగన్ మారుపేరు. అందుకే ఆయనపై ప్రేమతో సిద్ధం సభకు లక్షలాది మంది ప్రజలు తరలి వచ్చారు. చంద్రబాబు ప్రజా విశ్వాసం కోల్పోయాడు.

– నవరపు జయమణి, మాజీ ఎమ్మెల్యే, పార్వతీపురం

సీఎం జగన్‌కు ఆత్మీయ స్వాగతం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, కలెక్టర్ మల్లికార్జున

సాక్షి, విశాఖపట్నం: 'సిద్ధం' భారీ బహిరంగ సభలో పాల్గొనేందుకు విశాఖ వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. శనివారం మధ్యాహ్నం 3.12 గంటలకు ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి మేయర్ గొలగాని హరివెంకట కుమారి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం విశాఖ విమానాశ్రయం నుంచి 3.26 గంటలకు హెలికాప్టర్‌లో ముఖ్యమంత్రి బయలుదేరి భీమిలి మండలం సంగివలస వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్దకు చేరుకున్నారు. అక్కడ నుంచి సభాస్థలి వద్దకు 3.55 గంటలకు చేరుకున్నారు. సంగివలసలో హెలీప్యాడ్ వద్ద విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గన్నమని వెంకటేశ్వరరావు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి స్వాగతం పలికారు. బహిరంగ సభ ముగిసిన తర్వాత సీఎం తిరిగి హెలీప్యాడ్ వద్దకు చేరుకుని.. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో సాయంత్రం 5.55 గంటలకు విశాఖ విమానాశ్రయానికి వచ్చారు. అక్కడ ప్రజా ప్రతినిధులు, జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ తదితరులు సీఎంకు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఇక్కడి నుంచి 6.07 గంటలకు విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్టుకు బయలుదేరారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, అధికారులు ఉన్నారు.

నా కెరీర్‌లో ఈ స్థాయి అభివృద్ధి చూడలేదు



గతంలో ప్రభుత్వ ఆస్పత్రులకు రావాలంటే రోగులు భయపడేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. నాలుగున్నరేళ్లలో ఆస్పత్రులు అద్భుతంగా రూపుదిద్దుకున్నాయి. అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వైద్య రంగానికి మహర్దశ వచ్చింది. నా కెరీర్‌లో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఈ స్థాయి అభివృద్ధిని చూడలేదు. ఖరీదైన ఎంఆర్ఐ, సిటీస్కాన్‌లు ఏర్పాటు చేశారు. ఓపెన్ హార్ట్ సర్జరీ యూనిట్లను పునరుద్ధరించారు. వైఎస్సార్ సీపీ నాలుగున్నరేళ్ల పాలనలో రెండేళ్లు కోవిడ్‌తో సరిపోయింది. మిగిలిన తక్కువ సమయంలో సీఎం రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధికి విశేష కృషి చేశారు.

–డాక్టర్ అంపోలు అచ్యుతరావు, ఆర్థోపెడిక్ విభాగం ప్రొఫెసర్, ఏఎంసీ

రణరంగంలో విజేత వైఎస్ జగన్



విపక్షాలు ఎన్ని పన్నాగాలు పన్నినా.. అర్జునుడి వలే పోరాడి రానున్న ఎన్నికల రణరంగంలో విజేతగా నిలుస్తానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేసిన ప్రకటన కార్యకర్తల్లో ఉత్సాహం నింపింది. పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపి.. గొప్ప నాయకత్వ పటిమను ప్రదర్శించారు సీఎం జగన్.

– ప్రొఫెసర్ హనుమంతు లజపతిరాయ్, చైర్మన్, ఉత్తరాంధ్ర పరిపాలన వికేంద్రీకరణ జేఏసీ

అభివృద్ధి, సంక్షేమం సీఎం జగన్‌తోనే సాధ్యం



విద్య, వైద్యం, ఉపాధి, పారిశ్రామిక తదితర రంగాల్లో అభివృద్ధితో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావడం ఎంతో అవసరం. దేశ చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా నేను మేలు చేశాను అని భావిస్తేనే ఓటు వేయండి అని అడుగుతున్న ఏకైక నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఈ సమావేశం పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసింది. రానున్న ఎన్నికల సంగ్రామంలో ప్రతి ఒక్కరూ సైనికుల వలే పనిచేస్తామని పార్టీ శ్రేణులు మనస్సాక్షిగా మాటిచ్చారు.

– డాక్టర్ టి.షారోన్ రాజు, ఏయూ విద్యావిభాగాధిపతి

వైనాట్ 175పై నమ్మకం పెరిగింది



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రసంగం విన్నాక రాష్ట్రంలో 175కి 175 స్థానాలు వైఎస్సార్‌సీపీ సాధిస్తుందన్న నమ్మకం పెరిగింది. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా దిశా నిర్దేశం చేశారు. మా అందరికీ పార్టీ గెలుపు కోసం మరింతగా పని చేయాలన్న సంకల్పం కలుగుతోంది. సీఎం తన ప్రసంగం ద్వారా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఆయన పిలుపు మేరకు మేమంతా ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం సిద్ధంగా ఉన్నాం.

–లోచల సుజాత, సర్పంచ్, ఏఎల్‌పురం, అనకాపల్లి జిల్లా

దేవుడితోపాటు మేం అండగా ఉంటాం..



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిగా చేసేందుకు దేవుని ఆశీస్సులు ఉన్నాయి. మేం కూడా ఆయనకు అండగా ఉంటాం. మళ్లీ జగన్ సీఎం అయితేనే సంక్షేమ, అభివృద్ధి పథకాలు కొనసాగుతాయని ఊరూరా చాటుతాం. మోసానికి, వంచనకు మారుపేరు చంద్రబాబు అని చాటి చెబుతాం.

–రాజాపు అప్పన్న, నరసన్నపేట

సంక్షేమ పథకాలు ఆగకూడదు



పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే గొప్ప ఆశయంతో సీఎం సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. మళ్లీ జగన్ సీఎం అయితేనే ఇప్పుడొస్తున్న పథకాలన్నీ కొనసాగుతాయి. పేదల బ్యాంకు అకౌంట్లలో డబ్బులు పడతాయి. సీఎం మాటగా గ్రామాల్లోకి వెళ్లి, ప్రజలకు ఇదే చెబుతాం.

–జనుమూరి దివ్య, పార్వతీపురం

మహిళలకు ఎంతో చేస్తున్నారు



సీఎం జగన్‌మోహన్ రెడ్డి వస్తున్నారంటే మా మహిళలంతా స్వచ్ఛందంగా తరలివచ్చాం. మహిళలను తన అక్క చెల్లెమ్మల్లా భావించి, ఎన్నో పథకాలు అందిస్తున్నారు. అలాంటి జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయి. ఇదే విషయాన్ని ఊరెళ్లాక మాతోటి మహిళలందరికీ చెబుతాను. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుంటాం.

– జీరు పద్మ, భీమునిపట్నం

జిత్తులమారి పొత్తులను తిప్పికొడతాం..



ప్రతిపక్షాలు నక్కలమారి జిత్తుల పొత్తులతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దుష్ప్రచారాలు చేస్తున్నాయి. సీఎం జగన్ తన ప్రసంగంలో ఇచ్చిన స్ఫూర్తితో వచ్చే ఎన్నికల్లో గ్రామాల్లో వారి కుట్రలు, కుతంత్రాలను తిప్పికొడతాం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన మేళ్లను అందరికీ అర్థమయ్యేలా వివరిస్తాం. మళ్లీ జగన్ సీఎం అయ్యేందుకు గట్టిగా కృషి చేస్తాం.

– కె.వి.ఆర్.లక్ష్మి, చినముషిడివాడ

నా తొలి ఓటు జగనన్నకే..



డిగ్రీ చదువుతున్నాను. తొలిసారి ఓటు హక్కు పొందాను. నా తొలిఓటు జగనన్నకే వేస్తాను. జగన్‌మోహన్ రెడ్డిని చూడాలనే మా ఊరోళ్లతో కలిసి సభకు వచ్చాను. నాలాంటి వారి చదువులకు సీఎంగా ఎంతో సాయం అందిస్తున్నారు. అందుకే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలి.

– పల్లేల దుర్గ, ఒమ్మవరం, అనకాపల్లి

ఉదయించే సూర్యుడు జగనన్న



ఉదయించే సూర్యుని వంటి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై బురద చల్లాలనుకోవడం చంద్రబాబు, పవన్‌లది అవివేకం. వారికి ఓటుతో ప్రజలు బుద్ధి చెబుతారు. మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలి.

– బొడ్డి దేవుడు, కొత్తవలస

మహిళల కబడ్డీ విజేత విశాఖ

ముగిసిన రాష్ట్రస్థాయి పోటీలు

చోడవరం: మూడు రోజులపాటు ఎంతో ఉత్కంఠగా జరిగిన రాష్ట్ర స్థాయి మహిళలు, జిల్లా పురుషుల కబడ్డీ పోటీలు శనివారం రాత్రితో ముగిశాయి. రాష్ట్ర స్థాయి మహిళల కబడ్డీ విజేతగా విశాఖపట్నం జట్టు నిలిచింది. ఈ పోటీల్లో 9 జిల్లాల నుంచి టీమ్‌లు పాల్గొన్నాయి. చోడవరం మండలం అంకుపాలెంలో ఆంధ్రా కబడ్డీ అసోసియేషన్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. మూడో రోజు సెమీ ఫైనల్స్, ఫైనల్స్ జరిగాయి. విశాఖపట్నం జట్టు మొదటి బహుమతి సాధించింది. తూర్పు గోదావరి జిల్లాకు రెండు, విజయనగరం జిల్లాకు మూడో స్థానం లభించాయి. విజేతలకు బహుమతులు అందజేశారు.



పోటాపోటీగా ఆడుతున్న మహిళల జట్లు

సంఘ విద్రోహుల దాడులపై మాక్ డ్రిల్



మాక్ డ్రిల్‌లో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది



మాక్ డ్రిల్‌ను పరిశీలిస్తున్న అధికారులు

మధురవాడ: విపత్తులు ఎదురైనప్పుడు, సంఘ విద్రోహుల దాడులు జరిగినప్పుడు వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు పీఎంపాలెం ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో పోలీసు, ఆక్టోపస్, రెవెన్యూ, అగ్నిమాపక, విద్యుత్, నీటి విభాగాలు ఆధ్వర్యంలో శనివారం రాత్రి మాక్ డ్రిల్ నిర్వహించారు. ఆక్టోపస్ అడిషనల్ డీజీపీ ఆర్కే మీనా, ఆపరేషన్స్ ఎస్పీ ఎం. నాగేంద్ర ఆదేశాలు మేరకు ఆర్ఐలు రాంబాబు, కేవీఎస్ఆర్ కృష్ణ, శివారెడ్డి, పీఎంపాలెం సీఐ రామకృష్ణ, ఎస్ఐ మన్మథరావు, ఆక్టోపస్ కమాండెంట్స్‌తో పాటు 60 మంది అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా గౌరీపరమేశ్వరులు మహోత్సవం

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



ఉత్సవంలో ఖాళీ మాత వేషం



గౌరీపరమేశ్వరులను దర్శించుకుంటున్న మంత్రి అమర్‌నాథ్, మలసాల భరత్‌కుమార్



అమ్మవారి రథోత్సవాన్ని ప్రారంభిస్తున్న కేంద్ర విజిలెన్స్ కార్యదర్శి రాజశేఖర్

అనకాపల్లి: గవరపాలెంలో గౌరీపరమేశ్వరుల మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శనివారం తెల్లవారుజాము నుంచి ఇక్కడ ప్రారంభమైన ఉత్సవంలో వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు ప్రదర్శించిన నేల వేషాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. స్టేజ్ ప్రోగ్రాలు ఉత్సాహం పంచాయి. ఈ సందర్భంగా స్వామిఅమ్మవార్లను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, వైఎస్సార్‌సీపీ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్, మాజీ మంత్రులు దాడి వీరభద్రరావు, కొణతాల రామకృష్ణ, ఏపీఐడబ్ల్యూఏ చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉత్సవ కమిటీ సభ్యులు వారిని శాలువాలతో సత్కరించి, అమ్మవారి చిత్రపటాలను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాన్ని నిర్వహించాలని కమిటీ సభ్యులకు సూచించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. తొలుత అమ్మవారి ఉత్సవ రథాన్ని కేంద్ర విజిలెన్స్ కార్యదర్శి వై.వి.వి.జె.రాజశేఖర్ ప్రారంభించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కొణతాల సంతోష్‌అప్పారావు నాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనువాసరావు, కోశాధికారి కొణతాల నూకమహాలక్ష్మీనాయుడు, నూకాంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, కనకదుర్గ అమ్మవారి దేవస్థానం వ్యవస్థాపకుడు పీవీ రమణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సీఎస్సార్ నిధులతో పర్యావరణ పరిరక్షణ



మాట్లాడుతున్న డాక్టర్ ఆఫ్రోజ్ అహ్మద్

తాటిచెట్లపాలెం: పరిశ్రమల నుంచి వచ్చే కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటి నిధులను ప్రధానంగా పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి కోసం వినియోగించాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ జడ్జి డాక్టర్ ఆఫ్రోజ్ అహ్మద్ సూచించారు. శనివారం వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన జిల్లా పర్యావరణ ప్రణాళికాంశాలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్ విశాఖ జిల్లా స్వరూపాన్ని వివరించారు. మున్సిపల్ సాలిడ్ వేస్ట్, ప్రమాదకర వ్యర్థాలు, బయోమెడికల్ వ్యర్థాలు, ప్లాస్టిక్ వేస్ట్ రీ సైక్లింగ్ , పారిశ్రామిక వ్యర్థాల తొలగింపు వంటి అంశాలపై చర్చించారు.

ఇంటర్ పరీక్షలకు తత్కాల్ అవకాశం

విశాఖ విద్య: ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలకు ఫీజు చెల్లించేందుకు తత్కాల్ అవకాశం కల్పించినట్లు ఆర్ఐవో రాయల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. మార్చిలో జరగనున్న వార్షిక పరీక్షలకు ఏదైనా కారణాలతో ఫీజు చెల్లించని వారికి మంచి అవకాశం అన్నారు. రూ.3 వేలు అపరాధ రుసుముతో ఈ నెల 29 సాయంత్రం 5 గంటలలోపు ఫీజు చెల్లించి, దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

రాయల్ నేవీతో ద్వైపాక్షిక చర్చలు

సింధియా: తూర్పు నావికాదళ కమాండర్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ పారిస్ నేవల్ కాన్ఫరెన్స్ 2024 సందర్భంగా అడ్మిరల్ సర్ బెన్ కీ ఫస్ట్ సీలార్డ్, చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ రాయల్ నేవీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరు నావికాదళాల మధ్య పరస్పర చర్యలను బలోపేతం చేసే దిశగా సముద్ర భద్రతపై ఇరువురు చర్చించారు.



ద్వైపాక్షిక సంబంధాలపై చర్చిస్తున్న ఇరు దేశాల అధికారులు

సాక్షి విశాఖపట్నం

ఆదివారం, 28, జనవరి, 2024



పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి





సిద్ధం సభకు భారీగా తరలివచ్చిన జనసందోహంలో ఓ భాగం

సై జగనన్నా..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బలగం.. దండులా కదిలివచ్చింది. జననేత తను చూడ్డానికి.. వీలైతే మాట్లాడ్డానికి.. అవకాశం దొరికితే కరచాలనం చేయడానికి యువకులు, యువతులు, మహిళలు పోటెత్తారు. ఉత్తరాంధ్ర దారులన్నీ 'సిద్ధం' సభ వైపు కదలగా.. బంగాళాఖాతం చెంత జన సునామీ చుట్టేసింది. లక్షల గొంతుకలు ఒక్కటై.. జగన్ కావాలి.. మళ్లీ జగనే రావాలి అంటూ నినదించడంతో సాగరఘోష చిన్నబోయింది. వందలాదిగా బస్సులు.. వేలాదిగా కార్లు, ఆటోలు.. ఇలా అనేక వాహనాలతో వచ్చిన ప్రజలతో సంగివలస ప్రాంతం జనసంద్రమైంది. విశాఖ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో జరిగిన సభతో ఉత్తరాంధ్ర ఉప్పొంగగా.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాటలు జనం గుండెలను తాకాయి. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపాయి. రణరంగంలో మేము సైతం 'సిద్ధం' అంటూ పార్టీ శ్రేణులు సమరోత్సాహంతో అధినేతకు జై కొట్టారు. – సాక్షి, విశాఖపట్నం



ర్యాంప్‌పై నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

- వైఎస్సార్ సీపీ కుటుంబ సమావేశంలో ఎన్నికల శంఖారావం పూరించిన సీఎం వైఎస్ జగన్
- చేసిన మేలు ప్రతి గడపకు వెళ్లి వివరించాలని దిశానిర్దేశం
- కార్యకర్తలలో ఉత్సాహం నింపిన ముఖ్యమంత్రి
- ఎన్నికల యుద్ధానికి 'సిద్ధం' అంటూ నినదించిన పార్టీ శ్రేణులు
- సీఎం పిలుపుతో సమరోత్సాహంతో కదిలిన ఉత్తరాంధ్ర

భీమిలి నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల శంఖారావం పూరించారు. నియోజకవర్గంలోని సంగివలస వద్ద శనివారం జరిగిన 'సిద్ధం' సభకు ఉత్తరాంధ్ర జిల్లాల్లోని 34 నియోజకవర్గాల నుంచి పార్టీ కేడర్ అంతా కదిలి వచ్చింది. గత సమావేశాల కంటే భిన్నమైన 'సిద్ధం' సభ లక్షలాది జనంతో కిక్కిరిసిపోయింది. గత టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన బూటకపు హామీలు, చేసిన దుర్మార్గాలను ఎండగడుతూ.. వైఎస్సార్ సీపీ పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిపై జరిగిన సభలో సీఎం జగన్ చేసిన ప్రసంగానికి ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. 56 నెలల పాలనలో అందించిన సంక్షేమాభివృద్ధిని ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని.. దుష్టచతుష్టయంపై సోషల్ మీడియా వేదికగా పోరాడాలని ఇచ్చిన పిలుపు పార్టీ శ్రేణుల్లో సమరోత్సాహం నింపింది. గ్రామాల చెంతకే ప్రభుత్వ పాలన, విద్య, వైద్యం తీసుకొచ్చామని.. మీ జగనన్న చెప్పినట్లుగా ప్రతి పేదోడి ఇంటికి వెళ్లి మనం చేసిన మంచిని వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మరో 70 రోజుల్లో రానున్న ఎన్నికల కురుక్షేత్రంలో యుద్ధానికి సిద్ధం కావాలని ఆయన పార్టీ కేడర్‌ను సమాయత్తం చేశారు. బిగ్ ర్యాంప్‌పై నుంచి నడుచుకుంటూ ప్రజలకు అభివాదం చేశారు. జై జగన్.. మళ్లీ సీఎం వైఎస్ జగన్ అనే నినాదాలతో సభా ప్రాంగణం హోరెత్తిపోయింది. రానున్న సార్వత్రిక ఎన్నికల సమరానికి మేము సైతం సిద్ధం అంటూ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు గట్టి మద్దతు తెలిపారు. 75 నిమిషాల పాటు సీఎం ప్రసంగించగా.. ఆయన మాట్లాడుతున్నంత సేపు ''వుయ్ వాంట్ సీఎం.. వన్స్ మోర్ సీఎం''.. ''ఎన్నికల యుద్ధానికి సై..'' అంటూ దిక్కులు పిక్కటిల్లేలా వైఎస్సార్ సీపీ శ్రేణులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. లబ్ధి పొందిన ప్రతీ కుటుంబం నుంచి స్టార్ క్యాంపెయినర్లు రావాలని సీఎం పిలుపునివ్వగా.. మేము సిద్ధం అంటూ జెండాలు పైకెత్తి.. సై అన్నారు.

సభ జరిగిందిలా..

మధ్యాహ్నం 3 గంటల నుంచే పలువురు మంత్రులు, నేతలు కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. తొలుత పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు ప్రసంగించారు. అనంతరం డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర, ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, మంత్రి ధర్మాన ప్రసాదరావు, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశాఖ విమానాశ్రయం నుంచి 3.55 గంటలకు సభా ప్రాంగణానికి చేరుకున్నారు.

తొలుత మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. సాయంత్రం 4.10 గంటలకు ప్రసంగం ప్రారంభించారు. 5.25 గంటల వరకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగిన మేలును ప్రతి కుటుంబానికి వెళ్లి వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం ఎన్నికల శంఖారావం పూరించారు. అక్కడ నుంచి 10 నిమిషాల పాటు బహిరంగ సభలో ఏర్పాటు చేసిన ర్యాంప్‌పై నుంచి కార్యకర్తలకు అభివాదం చేసుకుంటూ నడిచారు. సభ పూర్తయిన తర్వాత తిరిగి సంగివలస వద్ద హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో సాయంత్రం 5.55 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు.



సిద్ధం ప్లకార్డులతో నినాదాలు చేస్తున్న పార్టీ కార్యకర్తలు

పాల్గొన్న ప్రముఖులు

బహిరంగ సభలో వైఎస్సార్ సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్లు వైవీ సుబ్బారెడ్డి, బొత్స సత్యనారాయణ, స్పీకర్ తమ్మినేని సీతారాం, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, డిప్యూటీ సీఎంలు పీడిక రాజన్నదొర, బూడి ముత్యాలనాయుడు, మంత్రులు విడదల రజని, ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు, గుడివాడ అమర్‌నాథ్, పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, ధర్మాన కృష్ణదాస్, మజ్జి శ్రీనివాసరావు, పరీక్షిత్‌రాజు, చెట్టి పాల్గుణ, బొడ్డేడ ప్రసాద్, ఎంపీలు ఎంవీవీ సత్యనారాయణ, భీశెట్టి వెంకట సత్యవతి, బెల్లాన చంద్రశేఖర్, విశాఖ పార్లమెంట్ ఇన్‌చార్జి బొత్స ఝాన్సీ, శ్రీకాకుళం పార్లమెంట్ ఇన్‌చార్జి పేరాడ తిలక్, జిల్లా పరిషత్ చైర్మన్లు జె.సుభద్ర, పిరియ విజయ, ఎమ్మెల్సీలు తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డి, వరుదు కల్యాణి, దువ్వాడ శ్రీనివాస్, డాక్టర్ పి.సురేష్‌బాబు, రఘురాజ్, కుంభా రవిబాబు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పెట్ల ఉమాశంకర్ గణేష్, అన్నంరెడ్డి అదీప్‌రాజ్, గొల్ల బాబూరావు, కె.భాగ్యలక్ష్మి, తిప్పల నాగిరెడ్డి, పాముల పుష్పశ్రీ వాణి, వాసుపల్లి గణేష్ కుమార్, యూవీ రమణమూర్తిరాజు, కంబాల జోగులు, కడిబండి శ్రీనివాసరావు, బడ్డుకొండ అప్పలనాయుడు, బొత్స అప్పలనర్సయ్య, కంబాల జోగులు, సమ్మంగి చిన అప్పలనాయుడు, అలజంగి జోగారావు, విశ్వసరాయి కళావతి, గొర్లె కిరణ్‌కుమార్, రెడ్డి శాంతి, సమన్వయకర్తలు కె.కె.రాజు, ఆడారి ఆనంద్ కుమార్, నియోజకవర్గ ఇన్‌చార్జిలు డాక్టర్ కలే రాజేష్, దువ్వాడ శ్రీనివాస్, మలసాల భరత్‌కుమార్, ఉరుకూటి రామచంద్రరావు, రాష్ట్ర, జిల్లా కార్పొరేషన్ చైర్మన్లు జాన్ వెస్లీ, శోభాస్వాతిరాణి, పిల్లా సుజాత, చొక్కాకుల వెంకటరావు, మాధవీవర్మ, కొండా రాజీవ్ గాంధీ, కె.వి.బాబా, ప్రభుత్వ సలహాదారుడు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రచార విభాగం అధ్యక్షుడు ధనుంజయ్‌రెడ్డి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గోపీనాథ్‌రెడ్డి, ఎంఎస్ఎంఈ ప్రభుత్వ సలహాదారుడు మిలీనియం శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కె.సతీష్, మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు, మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్, రాష్ట్ర వైఎస్సార్ సీపీ కార్యకర్తల కోఆర్డినేటర్ పుత్తా ప్రతాప్ రెడ్డి, నవరత్నాల వైస్ చైర్మన్ అంకంరెడ్డి నారాయణమూర్తి, వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, నియోజకవర్గ పరిశీలకులు పసుపులేటి బాలరాజు, రొంగలి జగన్నాథం, చిక్కాల రామారావు, ఐహెచ్ ఫరూఖీ, చింతలపూడి వెంకట్రామయ్య, కాశీ విశ్వనాథం, శ్రీనివాసరెడ్డి, వీసం రామకృష్ణ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దామ సుబ్బారావు, పీలా ఉమారాణి, రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు శ్రీవత్సవ్, రవిరెడ్డి, ముఖ్య నాయకులు, రాష్ట్ర, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



మేము సైతం సిద్ధం..

సైనికుల్లా పనిచేద్దాం



భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలోనే అత్యున్నత పరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంను చేసుకుందామన్నారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇదే ఉత్సాహం.. స్ఫూర్తితో ముందుకు సాగుదామన్నారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలని వైఎస్సార్ సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు పిలుపునిచ్చారు. మరోమారు పార్టీని గెలుపించుకుందామన్నారు. ప్రతిపక్షాల కుట్రలను ఛేదించేందుకు అంతా ముఖ్యమంత్రి వెంట నడిచి పోరాటం చేసేందుకు సిద్ధం కావాలన్నారు.




సాంస్కృతిక ప్రదర్శనలతో ఉర్రూతలూగిస్తున్న వంగపండు ఉష బృందం



పెత్తందారుల కటౌట్లు





శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

విశాఖపట్నం జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 08933-228221 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెట్ ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ మీకు కావలసిన ఇసుక క్వాంటిటీని నేరుగా ఇసుక రీచ్ వద్ద తగినంత అమౌంట్ చెల్లించి పొందగలరు.
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
భీమిలి	రూ.1,160/-	విశాఖపట్నం నార్త్	రూ.1,400/-
విశాఖపట్నం ఈస్ట్	రూ.1,400/-	విశాఖపట్నం వెస్ట్	రూ.1,400/-
విశాఖపట్నం సౌత్	రూ.1,400/-	గాజువాక	రూ.1,400/-

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 93981 89034

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

28-01-2024

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

493 మందికి వైద్య సేవలు

మహారాణిపేట: జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడతలో భాగంగా శనివారం పెందుర్తి మండలం శొంఠ్యాం, పెదగాడి ప్రాంతాల్లో వైద్య శిబిరాలు జరిగాయి. మొత్తం 493 మందికి ఈ శిబిరాల్లో వైద్య సేవలందించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు తెలిపారు.

VISAKHA VALLEY SCHOOL
(Affiliated to CBSE-No.130006 / 1971)
Visakhapatnam–530 040. Ph: 2552177. E-mail : visakhavalleyschoolvsp@gmail.com

ADMISSION NOTICE (For classes LKG & XI)
Discover a world-class education at Visakha Valley School! Application Forms and Prospectus for admission into the Academic year 2024-2025 are available on the school website www.visakhavalleyschool.com.
The online Application form to be filled in on or before 1st March 2024. Ensure a smooth registration process by using the latest browsers like Chrome or Firefox.
Note Class XI streams- Science / Commerce / Humanities
For More information visit our school Website.
DR.(SMT).ESHWARI PRABHAKAR
PRINCIPAL

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, పాడేరు

వేలం ప్రకటన

విశాఖపట్నంలో గల వివిధ షోరూములు నందు (5) వాహనములు, ఆటోమోటివ్స్ నందు - మహీంద్ర జెనీయా (2), విష్ణుకేరియర్స్ నందు - టాటా వింగర్ (2), రామ కోర్ నందు - ఐచర్ (1) మరియు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, పాడేరు వర్క్ షాప్ నందు టాటా సుమో (1) మహీంద్ర బోలెరో (1) టాటా వింగర్ (4) మహీంద్ర జెనీయా (4) మహీంద్ర స్కార్పియో (1) మహీంద్ర జీప్ (2) మహీంద్ర మినీవేన్ (1) ఫోర్స్ అంబులన్స్ (3) పాత టైర్స్ (550) ఫోర్స్ ట్రావెలర్ (1) ఐరన్ స్క్రాప్ మొదలగు వాటికి ఆర్.టి.ఓ. కార్యాలయం వారు నిర్ణయించిన అప్సెట్ ధరకు తేది. **07-02-2024**న వేలం వేయుటకు నిర్ణయించడమైనది. వేలంలో పాల్గొను వారు ప్రాజెక్ట్ అధికారి, పాడేరు వారి పేరు మీదుగా రూ. 2,000 ఇ.యం.డి. డి.డి. రూపంలో చెల్లించి వేలంలో పాల్గొనవలెను. వేలంలో పాల్గొని నిష్క్రమించిన వారు చెల్లించిన ఇ.యం.డి. మొత్తం తిరిగి చెల్లించబడును. వేలంనకు హాజరు కావలసిన వారు ముందుగా విశాఖపట్నంలోని షోరూంలలో ఉన్న వాహనములను చూసుకొని రావలెను. వివరములు **6302854881, 7013807245** ఫోన్ నంబర్స్‌కు సంప్రదించగలరు.
ప్రాజెక్ట్ అధికారి, ఐ.టి.డి.ఎ, పాడేరు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం-03

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

1) ఋణగ్రహీత పేరు : మెస్సర్స్ పరిమిళ లాజిస్టిక్స్, ప్రొప్రయిటర్: వి.పరిమిళ

క్ర. సం.	వాహనము నెం.	కంపెనీ / ఫ్యూయల్	మోడల్/కలర్	కనీసపు ధర	ధరావత్తు
1	AP39TM1368	EICHER PRO 6042 SCBC/DIESEL	2020/NP BROWN	Rs.9,85,000/-	Rs.98,500/-

2) ఋణగ్రహీత పేరు : మెస్సర్స్ రోజారాణి లాజిస్టిక్స్, ప్రొప్రయిటర్: ఆర్.రోజారాణి

క్ర. సం.	వాహనము నెం.	కంపెనీ / ఫ్యూయల్	మోడల్/కలర్	కనీసపు ధర	ధరావత్తు
1	AP39TM3348	EICHER PRO 6042 SCBC/DIESEL	2020/NP BROWN	Rs.9,85,000/-	Rs.98,500/-
2	AP39TM3357	EICHER PRO 6042 SCBC/DIESEL	2020/NP BROWN	Rs.9,85,000/-	Rs.98,500/-

ఇ-వేలం తేది మరియు సమయం : 07-02-2024, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥04-00 గం॥ల వరకు
బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ. 10,000/-లతో గుణింపులో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు : 1) వాహనమును "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అను పద్ధతిలో వేలం వేయబడును. 2) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. 3) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం (10+15) 25% తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 4) ఐడెంటిఫికేషన్ రుజువు (కెవైసి) అనగా స్వయం ధృవీకరణతో ఆధార్ కార్డు / ఓటరు ఐడి కార్డు/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ వగైరా కాపీ జతపరచవలెను. ఇవి లేనిచో బిడ్డు తిరస్కరణకు గురికాగలదు. 5) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 6) తేది.01-02-2024 నుండి 06-02-2024 వరకు బ్యాంక్ పనివేళలలో వాహనమును తనిఖీ చేసుకోగలరు. వాహనము తనిఖీ కొరకు సంప్రదించవలసిన నెంబరు: 80994 44378 & 96669 09050. 7) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ ఎమ్ఎస్‌టిసి లిమిటెడ్ యొక్క వెబ్‌పోర్టల్ : https://www.mstcecommerce.com/auctionhome/ibapi, టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 033-22901004ను సంప్రదించండి.
తేది : 25-01-2024, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, SBI, SARB, విశాఖపట్నం

పలు రైళ్లు రీ షెడ్యూల్



తాటిచెట్లపాలెం : ఈస్ట్ కోస్ట్ రైల్వే, ఖుర్దారోడ్ డివిజన్, ఖుర్దారోడ్-బ్రహ్మపూర్ సెక్షన్ పరిధిలో జరుగుతున్న లిమిటెడ్ హైట్ సబ్‌వే పనుల నిమిత్తం ట్రాఫిక్ బ్లాక్ తీసుకుంటున్నందున ఈ మార్గంలో నడిచే పలు రైళ్లు ఆయా తేదీల్లో రీ షెడ్యూల్ చేస్తున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డీసీఎం ఎ.కె.త్రిపాఠి తెలిపారు.

- ఫిబ్రవరి 1వ తేదీన భువనేశ్వర్‌లో మధ్యాహ్నం 12.10 గంటలకు బయల్దేరాల్సిన భువనేశ్వర్-ఎంజీఆర్ చెన్నై సెంట్రల్(12830) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ 3 గంటలు ఆలస్యంగా మధ్యాహ్నం 3.10 గంటలకు బయల్దేరుతుంది.
- ఫిబ్రవరి 1వ తేదీన పూరీలో మధ్యాహ్నం 12 గంటలకు బయల్దేరాల్సిన పూరీ-గుణుపూర్(18417) ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 3 గంటలకు బయల్దేరుతుంది.
- ఫిబ్రవరి 1వ తేదీన గుణుపూర్‌లో ఉదయం 5 గంటలకు బయల్దేరాల్సిన గుణుపూర్-పూరీ(18418) ఎక్స్‌ప్రెస్ ఉదయం 9గంటలకు బయల్దేరుతుంది.
- ఈనెల 31న తిరుపతిలో ఉదయం 10.40 గంటలకు బయల్దేరాల్సిన తిరుపతి-పూరీ(17480) ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 2.40 గంటలకు బయల్దేరుతుంది.
- ఫిబ్రవరి 1న సంత్రాగచ్చిలో ఉదయం 5 గంటలకు బయల్దేరాల్సిన సంత్రగచ్చి-తాంబరం (06054) స్పెషల్ ఎక్స్‌ప్రెస్ ఉదయం 7 గంటలకు బయల్దేరుతుంది.
- ఈ నెల 31న ఎంజీఆర్ చెన్నై సెంట్రల్‌లో రాత్రి 7.50 గంటలకు బయల్దేరాల్సిన ఎంజీఆర్ చెన్నై సెంట్రల్-షాలిమర్(22826) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రాత్రి 10.10గంటలకు బయల్దేరుతుంది.
- ఈ నెల 31న తిరునల్వేలిలో తెల్లవారు 3 గంటలకు బయల్దేరాల్సిన తిరునల్వేలి- పురూలియా (22606) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఉదయం 7.15 గంటలకు బయల్దేరుతుంది.
- ఈ నెల 31న పుదుచ్చేరిలో మధ్యాహ్నం 2.15 గంటలకు బయల్దేరాల్సిన పుదుచ్చేరి-హౌరా(12868) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ సాయంత్రం 5గంటలకు బయల్దేరుతుంది.
- ఈ నెల 31న చెన్నై సెంట్రల్‌లో రాత్రి 7 గంటలకు బయల్దేరాల్సిన ఎంజీఆర్ చెన్నై సెంట్రల్- హౌరా(12840) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రాత్రి 9.30 గంటలకు బయల్దేరుతుంది.
- ఈ నెల 31న సికింద్రాబాద్‌లో సాయంత్రం 4.50 గంటలకు బయల్దేరాల్సిన సికింద్రాబాద్-హౌరా(17016) విశాఖ ఎక్స్‌ప్రెస్ రాత్రి 7.35గంటలకు బయల్దేరుతుంది.

డ్రోన్ టెక్నాలజీ శిక్షణకు ఎంవోయూ

మురళీనగర్: డ్రోన్ టెక్నాలజీపై శిక్షణ ఇచ్చేందుకు ఇన్నోవేషన్ సెంటర్ ఫర్ డ్రోన్ టెక్నాలజీ(ఐసీడీటీ), కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నారాయణరావు అధ్యక్షతన శనివారం కాలేజీలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఐసీడీటీ సీఈవో సతీష్, ప్రిన్సిపాల్ నారాయణరావు ఒప్పందపత్రాలను మార్చుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన సర్టిఫికెట్లకన్నా వారి నైపుణ్యాలనే ఉద్యోగాల కల్పనలో పరిగణనలోకి తీసుకుంటారని చెప్పారు. ప్రస్తుతం డ్రోన్ టెక్నాలజీకి డిమాండ్ ఉందన్నారు. ఐసీడీటీ చైర్మన్ డాక్టర్ ఒ.రామ్మోహనరావు పాల్గొని ఇండియన్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ డెవలప్‌మెంట్ స్టూడెంట్ చాప్టర్‌ను ప్రారంభించారు. వివిధ శాఖాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



పత్రాలు మార్చుకుంటున్న పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ నారాయణరావు, ఐసీడీటీ సీఈవో సతీష్

గ్రూప్-1, 2కు ఉచిత శిక్షణ ప్రారంభం

ఎంవీపీకాలనీ: ఎంవీపీకాలనీలోని సర్దార్ గౌతు లచ్చన్న ఏపీ బీసీ స్టడీ సర్కిల్ ద్వారా అందిస్తున్న గ్రూప్-1, గ్రూప్-2 ఉచిత శిక్షణ ప్రారంభమైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణకు సంబంధించి ఆ సంస్థ దరఖాస్తులను స్వీకరించి, అర్హులను శిక్షణకు ఎంపిక చేసింది. వీరికి శనివారం నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఉచిత శిక్షణతో పాటు స్టడీ మెటీరియల్, లైబ్రరీ సౌకర్యం, స్టైఫండ్ అందజేయనున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.శ్రీదేవి తెలిపారు. అర్హత ఉన్న మరింత మంది అభ్యర్థులకు శిక్షణ ఇస్తామని, వివరాలను స్టడీ సెంటర్/94925 69177ను సంప్రదించాలని ఆమె సూచించారు.

చికెన్ ధరలు			
చికెన్ (కిలో)	ఫారం ధర : రూ.100	బ్రాయిలర్ (లైవ్): రూ.120	స్కిన్ లెస్ : రూ.220
		స్కిన్ : రూ.210	

నారాయణ విద్యార్థి మృతిపై అనుమానాలెన్నో..

- కొన ఊపిరితో ఉన్నా.. ఆస్పత్రికి తీసుకువెళ్లని యాజమాన్యం
- బాలుడి శరీరంపై రక్తపు మరకలు
- విద్యార్థి తండ్రి ఆరోపణ

మధురవాడ: జీవీఎంసీ మధురవాడ జోన్-2 పీఎంపాలెం నారాయణ క్యాంపస్‌లో 9వ తరగతి విద్యార్థి నెల్లూరు అఖిల్ వినాయక్(15) మృతిపై అతని తల్లిదండ్రులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వీరిది శ్రీకాకుళం టౌన్. కుమారుడి చదువు కోసం నారాయణలో చేర్పించారు. 6వ తరగతి నుంచి ఇక్కడే చదువుతున్నాడు. ఉత్తమ ఫలితాల కోసం విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వడానికి పీఎంపాలెంలో నారాయణ బైపీసీ పేరిట 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు శిక్షణ నిచ్చే క్యాంపస్ ఏర్పాటు చేశారు. ఇక్కడ విద్యార్థుల శక్తి సామర్థ్యాలకు మించి ఒత్తిడి తీసుకువస్తున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే అధిక ఒత్తిడి తట్టులేక విద్యార్థి మృతి చెంది ఉంటాడని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

నిలువెత్తు నిర్లక్ష్యం

సాధారణంగా విద్యార్థులకు బాగాలేకపోతే వారిని సిక్ రూమ్‌కి తరలిస్తారు. అయితే అఖిల్ వినాయక్‌ను మాత్రం ఒంటిరిగానే 203 నంబర్ హాస్టల్ గదిలో వదిపెట్టారు. పీఎంపాలెం పోలీసుల సమక్షంలో విద్యార్థి తల్లిదండ్రులు సీసీ ఫుటేజ్ పరిశీలించారు. ఇందులో నిర్ఘాంతపోయే విషయాలను వారు గుర్తించారు. వీటి ఆధారంగా మృతుడి తండ్రి రవికుమార్ పాఠశాల యాజమాన్యం తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థి శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో ఆత్మహత్యకి పాల్పడినట్టు గుర్తించారు. అప్పటికి అతడు కొన ఊపిరితో ఉన్నాడని, 45 నిమిషాల పాటు ఆస్పత్రికి తీసుకువెళ్లకుండా యాజమాన్యం జాప్యం చేసిందని ఆరోపించారు. దీంతో తన కుమారుడు అందని లోకాలకు వెళ్లిపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. వినాయక్ శరీరంపై రక్తపు మరకలు ఉండడం మరిన్ని అనుమానాలకు తావిస్తోందని ఆయన అంటున్నారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తే మరిన్ని విషయాలు వెలుగు చూస్తాయని డిమాండ్ చేస్తున్నారు.

కాగా.. విద్యార్థి మృతిపై 24 గంటల్లో నివేదిక ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం పోలీసులు, జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

డాక్టర్ అరుణ్‌కుమార్‌కు వ్యాఘ్రేశ్వరుడు గోల్డ్ మెడల్

మహారాణిపేట: ప్రముఖ వెన్నెముక సర్జన్ అండ్ స్పెషలిస్ట్ డాక్టర్ వి.అరుణ్‌కుమార్‌కు అత్యుత్తమ పురస్కారం లభించింది. తిరుపతిలో జరుగుతున్న స్టేట్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ సమావేశాల్లో శనివారం ఆయనకు డాక్టర్ వ్యాఘ్రేశ్వరుడు గోల్డ్ మెడల్‌ను అందజేశారు. 2021లో ఇలాంటి పతకమే ఆయనకు లభించింది. వెన్నెముక సంబంధిత వ్యాధులను నయం చేయడంలో డాక్టర్ అరుణ్ కుమార్ ప్రసిద్ధి చెందారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ప్రత్యేకమైన సర్జరీలు చేస్తున్నారు. ఆయన ప్రతిభను గుర్తించి డాక్టర్ వ్యాఘ్రేశ్వరుడు పేరిట ఉన్న బంగారు పతకాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అరుణ్‌కుమార్‌ను పలువురు వైద్యులు అభినందించారు.



గోల్డ్ మెడల్‌ను అందుకుంటున్న అరుణ్‌కుమార్

రైతు బజారుల్లో గిరిజన రైతులకు స్టాళ్ల కేటాయింపు

మహారాణిపేట: నగరంలోని రైతుబజారుల్లో గిరిజన రైతుల ఎంపిక కోసం శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జేసీ కె.ఎస్.విశ్వనాథన్ డ్రా తీసి, స్టాళ్ల కేటాయించారు. రైతు బజారుల్లో స్టాళ్ల కోసం 2019 నుంచి 265 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఇప్పుడు 80 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన గిరిజన రైతులు 10 రోజుల్లోపు ప్రస్తుతం వారికి ఉన్న భూమి, పంటల వివరాల ధ్రువపత్రాలను జిల్లా వ్యవసాయ వాణిజ్య మార్కెటింగ్ అధికారి కార్యాలయం(గోపాలపట్నం)లో సమర్పించి, గుర్తింపు కార్డులు పొందాలని జేసీ సూచించారు. నిర్ణీత సమయంలో సరైన ధ్రువపత్రాలు అందజేయలేని రైతులను అనర్హులుగా గుర్తించి.. వారి స్థానంలో మిగిలిన రైతులకు స్టాళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. గిరిజన రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే.. ఉద్యానవన శాఖ కన్సల్టెంట్ టి.వై.నాయుడు(99595 92474)ను సంప్రదించవచ్చు.



రైతు బజారుల్లో గిరిజన స్టాళ్ల కోసం డ్రా తీస్తున్న జేసీ విశ్వనాథన్

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Education

DISTANCE EDUCATION
■ పారామెడికల్ ఆల్, సిద్ధ, నేచురోపతి, యోగా పంచకర్మ, యునాని ELe.Homeo ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్, ఫైర్ & సేఫ్టీ, హోటల్ మేనేజ్‌మెంట్, గోల్డ్ అప్రైజర్, ఫిషరీ, www.bssve.in అన్ని కోర్సులకు. ఫోన్: 99639 76632 [V- 2350]

Real Estate

■ UKR Infra Projects Commercial & Residential Constractors we Construct Individual House, Duplex, Triplex & Simple Houses with a Branded Segments. GVMC Plan Approvals, Elevations & Structural Details. Ph : 83411 57834, 83411 67834 [V-11821]

COMMERCIAL FOR SALE
■ Very Good Commercial Show Room Land NH-16 Facing 4.06 Aceras Beside COCO Farms Gollaprolu E.G. Dist. Ph : 98481 94304 [V-903]

కమర్షియల్ సైట్ ఫర్ సేల్
■ అనకాపల్లి టు పూడిమడక రోడ్ మెయిన్‌రోడ్ ఫేసింగ్ కమర్షియల్ సైట్ కొండకర్ల జంక్షన్ దగ్గర 250 గజాల నుంచి 3000 గజాల వరకు గజం రేటు : 21,000/-. ఫోన్: 88852 22229, 77020 54222 [V- 2356]

FLAT FOR SALE
■ Visalakshi Nagar New 2 BHK North / South Facing 860 Sft with Lift + Car Parking @ 4700 Sft. Ph : 77029 10936, 63024 55349 [V- 786708]
■ 2 BHK 1000 sft. Flat North Facing, Near to NH-16, Sakethapuram, Near Kakaninagar, NAD Junction. 2 Wheeler Parking, Ph: 94946 66990 [V- 2351]
■ 3BHK, 4 Bath, Pooja, Store 1510 Sq.ft. Car Parking, East Facing 100% Vastu 5 year Old In RTC Colony, Near to Bus Depot, Madhurawada, Vizag. Cont : 93930 03003 [V-11595]
■ Ready to Occupy 2 BHK 1085 Sft. North Facing in 3rd Floor Along with Complete wood Work, Car Parking Availabe. Chinamushidiwada, Visakhpatnam. Ph : 89785 68370, 88280 14226 [V-11836]

FLATS FOR SALE
2 BHK, 1050 Sft. 38 LAKHS
3 BHK, 1610 Sft. 58 LAKHS
Few Flats available NO GST
DVR CLASSIC
Madhurawada, Near Ayodhya Nagar
9989066678

FLATS FOR SALE
Gated Community, 2 BHK, 1225 Sft. & 1110 Sft., NEW FLATS, Vaisakhi Skyline, Yandada, Vizag with ATTRACTIVE PRICE
8184815118
8520957200

FLAT FOR SALE
❖ 2 BHK FLATS, 750 Sft, @ Seethammadhara, Ambedkar Nagar
❖ 3 BHK FLATS, 1500 Sft, @ Pedda Rushikonda
East / West Facing available
aminities : Car Parking, Lift
Siva Sai Constructions & Developers
83281 37314, 90102 14783

FLAT FOR SALE
2 BHK, 1500 sft (EAST FACING)
RESIDENTIAL / COMMERCIAL
AT KOTAK MAHINDRA BANK BUILDING, NEAR DIAMOND PARK, DWARAKA NAGAR,
CONTACT OWNERS ONLY
90526 52912

■ పెందుర్తి మహిళా ప్రాంగణం, అఖిలేశ్వరి హాస్పిటల్ దగ్గర 2 BHK 990 Sft. వాస్తు, కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, N/E కార్నర్, 40' రోడ్స్, నార్త్ ఈస్ట్ ఫేసింగ్. HDFC లోన్స్. ఫోన్ : 92466 28802, 93965 58800 [V- 6968]
■ లంకెలపాలెం, RK లే అవుట్ 2 B/R, 925 Sft. వాస్తు, శాంతి టాలెంట్ స్కూల్ దగ్గర. ఈ నెల ఆఫర్ GST మినహాయింపు. కార్ పార్కింగ్, లిఫ్ట్, HDFC లోన్స్. ఫోన్ : 93965 58800, 92466 28802 [V- 6969]
■ 1065 sft, 1125 sft 2BHK PM Pelom Last bus stop 1495 sft Gayatri College, Backgate Cont: 9440129192, 9908718999 [T-777470]
■ 2BHK, 760Sft, E/F, 1st Floor, 2Wheeler Parking, with cupboards 13yrs old, Near NH-5, Lakshminagar, Marripalem, Rs.36Lakhs. 9296253753 [G-8185]
■ 2 BHK Flat, 700sft, near Post office road, Akkayapalem. For Sale. Price: 33 Lakhs (negotiable). Genuine buyers only. Contact: 9100472004 [HA-08586]

LAND FOR SALE
■ ఊటీలో అగ్రికల్చర్ ల్యాండ్స్ కొనండి మరియు ప్రతి సంవత్సరం ఎకరానికి 10 లక్షలు, టాక్స్ లేని లీజు ఆదాయం పొందండి. www.ootylands.com ఫోన్: 9944131155 [HA-14062]

Independent House for Sale
Ground + 2 floors Building in 105 Sq.y at Chaitanyanagar, near Ganapati Temple opp.street..
Contact: 95814 99721

LAND FOR DEVELOPMENT
■ గజపతినగరం (VZM) NH-43 హైవేకు 100 మీటర్ల దూరంలో 71 సెంట్లు ఇండ్ల స్థలం డెవలప్‌మెంట్‌కు ఇవ్వబడును. సంప్రదించండి : 83176 43885 [V-797161]

PLOT FOR SALE
■ 195 గజాలు స్థలం అమ్మబడును. బొంతువారి వీధి, 1వ వార్డు, 1వ బ్లాకు, D.No.1-63/1 (ఇంటి ప్రక్క స్థలం) నార్త్ వెస్ట్ కార్నర్ స్థలం, నర్సీపట్నం. ఫోన్ : 98492 01511 [V- 791154]
■ NH-16 ఆనందపురం నుండి పెందుర్తి హైవే రోడ్‌లో శొంఠ్యాం దగ్గరలో VUDA అప్రూవ్డ్ 6 లైన్స్ హైవేకి 2వ బిట్‌లో 250 చ॥గ॥ & 150 చ॥గ॥ అమ్మకం. ఫోన్ : 99895 91877, 94934 31577 [V- 797151]
■ 269 Sq.yds 39x62 W/F 50" Ft Rd. at Shipyard Layout Nr. BRTS, 230 Meters 179, 330 Sq.yds WN/F 60" Rd & & 100 Rd at Simhapuri Layout. Ph: 83094 94629, 98851 80930 [V-6383]
■ తెలివైన పెట్టుబడిదారుల విలువైన పెట్టుబడికి ఉదా, VMRDA ప్లాట్‌లను / ఫాంల్యాండ్స్, ఓపెన్ ల్యాండ్స్‌ను ఇప్పు. "విశాఖపట్నం జిల్లా పరిసర ప్రాంతాలలో" కొనుటకు మాతో కలిసి సైట్ విజిట్ చేయగలరు. ఫోన్: 63001 72408 [V- 2373]
■ 2 లక్షల 99వేలకే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు @ అనకాపల్లి మరియు 4 లక్షల 40 వేలకే గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు @ కొత్తవలస. ఫోన్ : 88852 87788 [V- 797110]
■ అనకాపల్లి పట్నంలో AMAL కాలేజ్ జంక్షన్ సమీపంలోని రత్నగిరి హిల్స్‌లో VUDA ఆమోదించిన లే-అవుట్‌లో ఓపెన్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. ఫోన్ : 94925 91341 [V-780438]
■ నర్సీపట్నం - బలిఘట్టం శ్రీరామ్‌నగర్ లే అవుట్‌లో 195 గజాలు రెండు రోడ్ల కార్నర్ 40 ఫీట్ రోడ్ రెడీటు కన్‌స్ట్రక్షన్ & లంకెలపాలెం - అనకాపల్లి మధ్య మారెడిపూడి జంక్షన్‌లో హైవేకి ఆనుకొని 656 గజాలు నార్త్ ఫేసింగ్. ఫోన్ : 98851 66445 [V-797100]
■ విజయనగరం అయినాడ జంక్షన్ 5వ బెటాలియన్ ఎదురుగా VMRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటి 200 చ॥గ॥ ఈస్ట్ ఫేసింగ్ ఇంటి స్థలం అమ్మకమునకు కలవు. ఫోన్ : 94625 55999 [V- 2952]
■ మీ ఇన్వెస్ట్‌మెంట్ హైదరాబాద్‌లో చేయండి 120 చ॥గ॥ కేవలం 12 లక్షలు మాత్రమే. హైదరాబాద్‌కి 20 కి.మీ. (మార్కెటింగ్ స్టాఫ్ కూడ కావలెను). ఫోన్: 9044409555. [H-787784]

SALE OR DEVELOPMENT
■ Kasimkota North Facing-2 పోర్షన్స్ ఇల్లు (3 సెంట్స్) మరియు 3 సెంట్లు ఖాళీ స్థలంతో జాతీయ రహదారికి 50 మీటర్లు దగ్గరలో కలదు. సంప్ర : 86395 44410, 63030 79416 [V- 786704]

SITE FOR SALE
3388 Sqyds, SITE North / West Corner VUDA Approved for sale Near INS KALINGA BHEEMILI
99891 56587
98488 77544

SALE INDSTRIAL PLOT
10000 Syd. APIIC Inds / commercial Plot in Vizag near Gangavarm Port & Steel Plant with Shed, Office, Power & Water.
Suitable for Warehouse / Fac.
Cont.: 94409 77144

RENT
■ 3 BHK Flat for Rent, KSR Appartments, Opposite Rythubazar, Sitammadhara, Contact Cell : 7702969113, 9440343795. [C-777480]

TO - LET
■ 2 BHK Portion 2nd Flr. 1050 Sft. with full furniture for Families, Offices, Students at Netaj Street, Pithapuram Colony, Maddilapalem. Ph : 91107 13399, 89782 08994 [V- 797162]
■ 1st Floor Commercial 1750 sft on MVP Main road opp to MG Cancer H, Rent for Poly Clinic/ Office/ Business-9440193286 [WB-46472]

Services

ASTROLOGY
■ ICAS వైజాగ్ ❖ జ్యోతిష్యం ❖ వాస్తు సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు, ❖ Online / Offline ❖ అడ్మిషన్లు జరుగుచున్నవి ❖ క్లాసులు : ప్రతీ శని, ఆదివారాలలో @ గాయిత్రి కాలేజ్, ద్వారకానగర్, & @ అమర్ కాన్సెప్ట్ స్కూల్, NAD కొత్తరోడ్డు - జొన్నలగడ్డ శ్రీనివాస్, ఫోన్ : 99666 66659, 94413 89808, www.icasindia.org [V- 7525]

BUSINESS OFFER
■ Call centre Service మీ రాజకీయ మరియు వ్యాపార అభివృద్ధి కొరకు సంప్రదించండి. ఫోన్: 8885056571. [H-801655]
■ తెలివైన పెట్టుబడిదారుల విలువైన పెట్టుబడికి ఉదా, VMRDA ప్లాట్‌లను / ఫాంల్యాండ్స్, ఓపెన్ ల్యాండ్స్‌ను ఇప్పు. "విశాఖపట్నం జిల్లా పరిసర ప్రాంతాలలో" కొనుటకు మాతో కలిసి సైట్ విజిట్ చేయగలరు. ఫోన్: 63001 72408 [V- 2372]
■ చెరకు రసం మెషిన్ల వ్యాపారం కొరకు 1,50,000/- పెట్టుబడి కావలెను. పెట్టుబడిపై వడ్డీగాని లేక లాభంలో 50-50గా గాని ఇవ్వబడును. ఫోన్ : 95819 83210 [V- 2359]

PASSPORT MISSING
I, SHAIK MISKEENVALI, S/o. Shaik Khadarval Residing at D.No.31-47-59, Fakeertakya Near Maseed, Kurmannapalem, Gajuwaka, Visakhapatnam - 530046, (AP). I Have lost my Passport (No.L9129153). On 20-12-2023 The Said Original Passport was lost while I am traveling by Bike from My House to Kurmannapalem. If any body find please Contact : 99512 15614

LOST OF PASSPORT
Kanuru Kiran Kumar S/o Kanuru Venkata Ramana Residing 40-1-24/136 Madhusudhan Nagar, Kancharapalem post Visakhapatnam, AP. I lost my passport bearing number S9283432. while travelling from Murali Nagar (Birla) to Kancharapalem dated on 19th Jan 2024 . If anybody found please contact me phone number : 63008 95400

FUNCTION HALL
■ Siva Rama Gardens & Function Hall with A.C Rooms for Daily Rent basis at Dorathota to Bheemili Road. Cont : 79958 81655 [V- 904]

GOLD LOANS
■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11574]

OLD AGE HOME
■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 797115]

Wanted

■ Wanted Junior Accountant. Tally GST and All Statutory Works Knowledge. Ph : 99082 69695 [V- 11597]
■ విశాఖపట్నం సిటీలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం డ్యూటీ, జీతం: రూ 16000/-, 8 గం డ్యూటీ జీతం: రూ 11500/- PF & ESI. Contact: 63091 17778, 70939 31732 [B-1255242]
■ విజయవాడలో ఇంటివద్దనే వుండి పేషెంట్‌లను /పెద్దవారిని చూసుకొనుటకు అనుభవం వున్న M/F కేర్ టేకర్స్ / నర్సులు కావలెను. రూమ్+భోజనం + మంచి జీతం ✆ 91608 35559, 78158 35561 [B-623]
■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 91777 36926. [M-1233759]
■ Wanted : Freshers to work on Cruise Ships for Exciting Careers. Age Limit 18-24. Send CVs to Email : crewing-marine@aol.com. Ph : 81216 35799 [V- 776792]

CHANGE OF NAME
I, TADIKONDA RADHA KUMARI, W/o S B SARVESWARA RAO TADIKONDA, Flat No-102, Sun N Sea Empire, RGHB Colony, PM Palem, Visakhapatnam, 530041 have changed My name from TADIKONDA SAROJA (Old Name) to TADIKONDA RADHA KUMARI (New Name), henceafter all my documents and correspondence will continue with my new name TADIKONDA RADHA KUMARI

CHANGE OF NAME
I, undersigned YAVVARI SUJATA (Old Name) W/o YAVVARI DASARADHA RAO, Plot No. 19/20, Flat No. 101, S.H.R Dhanalakshmi Royal, 2nd Bus stop, P.M. Palem, Visakhapatnam-530041, (AP). Changing my name YAVVARI SUJATA (old name) to YAVVARI SUJATHA (New name) henceforth I am being called as YAVVARI SUJATHA (New name) for all purposes.

CHANGE OF NAME
I, undersigned Motur Sudheer Kumar, S/O M.Lakshmi Kantha,R/o. Flat at No.101, Valley Vista Apts,Vivekananda nagar, Yendada,VSP-45,AP., Have Changed my Spouse Name Motur Anusha (Old Name) to Kandagadla Anusha (NEW NAME) Hence forth my Spouse name is being called as Kandagadla Anusha for all future purposes.

CHANGE OF NAME
I, undersigned Motur Sudheer Kumar, S/O M.Lakshmi Kantha,R/o. Flat at No.101, Valley Vista Apts,Vivekananda nagar, Yendada,VSP-45,AP., Have Changed my Father Name Motur Lakshmi Kantham (Old Name) to Motur Lakshmi Kantha (NEW NAME) Hence forth my father name is being called as Motur Lakshmi Kantha for all future purposes.

■ Makoons World School Hiring Teachers, Councillors, Aaya, Field Promoters and Work From Home Gajuwaka, Kurmannapalem Send Resume. Ph : 77938 88543 [V- 6381]
■ వైజాగ్‌లో 20 సం॥ నిరంతరంగా కొనసాగుతున్న ప్రముఖ కంపెనీకి కొత్తగా Branches ప్రారంభిస్తున్న సందర్భంగా 30 సం॥ల పైబడిన M/F, House Wifes, Rtd Persons, Managers కావలెను. Sal : Incen. అందించబడును. ఫోన్: 96737 58578 [V-2991]
■ సీతమ్మధారలో గల మెడికల్ షాపులో ఫుల్ టైమ్ పనిచేయుటకు 2 సం॥లు మెడికల్ రిటైల్‌లో అనుభవం గల సేల్స్ బోయ్స్ / సేల్స్ గర్ల్స్ కావలెను. ఫోన్: 98665 39693 [V-11835]
■ Wanted Driver For Four Wheeler Commercial Vehicle # Mahadev Sales Agencies, 26-5-19, Prasad Gardens Vizag. Ph : 76589 38914 [V- 11596]

■ వైజాగ్ సిటీలో ప్రముఖ బ్యూటీ సెలూన్ నందు పనిచేయుటకు 30 సం॥లు లోపు మహిళలు కావలెను. అనుభవం అవసరం లేదు. వసతి సౌకర్యం కలదు. అర్హత : ఇంటర్. జీతం : 20,000/-. ఫోన్: 76720 38239 [V-797116]
■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు M/F కావలెను. రిటైర్డ్ పర్సన్ మరియు హౌస్‌వైఫ్స్‌కి ప్రాధాన్యత ఇవ్వబడును. జీతం : 10 వేలుతో పాటు ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. ఫోన్ : 89779 65516 [V- 2371]
■ సేల్స్ ప్రమోటర్స్ (స్త్రీ/పు) జీతం : 15వేలు + ఇన్సెంటివ్స్ వయస్సు : 18+ అర్హత : ఇంటర్ + హెల్పర్స్ : (స్త్రీ/పు) కావలెను. జీతం : 10వేలు. వయస్సు : 18+, అర్హత : 10పాస్. సాయి మొబైల్ సెంటర్, డాబాగార్డెన్స్, వైజాగ్. ఫోన్: 70134 33911 [V-786707]
■ తెలివైన పెట్టుబడిదారుల విలువైన పెట్టుబడికి ఉదా, VMRDA ప్లాట్‌లను / ఫాంల్యాండ్స్, ఓపెన్ ల్యాండ్స్‌ను ఇప్పు. "విశాఖపట్నం జిల్లా పరిసర ప్రాంతాలలో" కొనుటకు మాతో కలిసి సైట్ విజిట్ చేయగలరు. ఫోన్: 63001 72408 [V- 2374]
■ అక్కయ్యపాలెం వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు సేవ చేయుటకు బెడ్ సైడ్ అటెండర్స్, కేర్ టేకర్స్ కావలెను. ఆడవారు మాత్రమే. ఫోన్: 87904 49799 [V- 797114]
■ మురళీనగర్‌లో పనిచేయుటకు నమ్మకమైన భార్యాభర్తలు కావలెను. భార్య ఇళ్ళ పనికి, భర్త వాచ్‌మెన్‌గా ఉచిత హోమ్ + కరెంట్, మంచి జీతాలు ఇవ్వబడును. ఫోన్: 98481 90945, 98481 34590 [V-797112]
■ Wanted Telecallers For IFB Franchaise Salary : 8k . Freshers Can Also Apply. Location : MVP Colony. Ph : 97019 98628, 80081 19307 [V- 797163]
■ విశాఖపట్నం నందు లాడ్జి & రెస్టారెంట్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, క్యాషియర్, బెల్ బాయ్స్, వెయిటర్స్ కావలెను. సంప్ర : 92462 34599 [V-2963]
■ మధురవాడ, యెండాడ, సాగర్‌నగర్, ఆరిలోవ, గాజువాక, షీలానగర్, వెంకోజీపాలెం, మద్దిలపాలెం ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం : రూ.10,000 - 12,000/-. ✆ : 73967 46222, 78421 81184 [R-224]
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా యాడ్స్ పంపిస్తూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 7702518530, 8019341329. [M-1233755]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (tower-ac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1255218]
■ బాలాజీ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ:జీ: 15-21 వేలు, ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 63010 53690, 92814 52843 [B-1239062]
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1167511]
■ గుంటూరులోని మైక్రో ల్యాబ్ నందు పనిచేయుటకు మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కావలెను. జీతం: 15000. సంప్ర: । 6309377807 [G-8482]

రియల్టీ సమాచారం కొరకు లాగాన్ కండి www.sakshi.com

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.
✦ అద్దెకు ✦ అమ్మకం ✦ రియల్ ఎస్టేట్ ✦ ఫర్నీచర్స్ ✦ ఆటోమొబైల్స్ ✦ కంప్యూటర్స్ ✦ సర్వీసెస్ ✦ కావలెను
మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి:
మురళీనగర్, మాధవధార : 90101 33346
NAD, కంచరపాలెం : 90108 10033
గోపాలపట్నం, పెందుర్తి : 70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్ : 90100 55116
డాబాగార్డెన్స్, జగదాంబ, MVP కోలనీ, మద్దిలపాలెం : 90101 96663
గాజువాక : 97059 33394
విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం